నవతెలంగాణ
మెదక్
1
బుధవారం | 31 జనవరి 2024 | www.navatelangana.com

ప్రజాప్రతినిధులకు సన్మానం



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సర్పంచ్ ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకుని ముగియడంతో సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ రవీందర్‌గౌడ్‌ను పాలకవర్గంతో పాటు రెడ్డి సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తన ఐదు సంవత్సరాల పదవీకాలంలో గ్రామస్తులు గ్రామ అభివృద్ధి కోసం తమకు ఎంతగానో సహకరించాలని అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచడానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలోనే సంతృప్తి



నవతెలంగాణ కొండపాక

ఒక నాయకునిగా ప్రజలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి కలుగుతుందని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు కొండపాక సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచ్‌లను మంగళవారం కొండపాకలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ సేవ చేసిన వారికి పదవులు అవే వస్తాయన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పదవీకాలం పోయిందని ప్రజలకు దూరంగా ఉండవద్దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలన్నారు. పార్టీ ఓడిపోవడానికి కారణాలు ఎన్ని ఉన్నా మనమంతా కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య ఎన్ ఆర్ ఈ జి ఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ పలువురు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహకారంతో మెదక్‌ను అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు
నవతెలంగాణ - మెదక్



సీఎం సహకారంతో మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీలో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోతుల సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా కోతులను క్షేమంగా అడవిలో వదిలి వెళ్లి రావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మంగళవారం కలెక్టరేట్‌లో ఏవో రెహమాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిం దన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలన్నారు. 2018 నాటి ధరలకనుగుణంగా విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్ ఛార్జీలు సరిపోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలను బట్టి కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాల సంతోష్, జిల్లా నాయకులు తడూరి భరత్, పెంద్యాల రఘు, దుంపటి సంతోష్, హరీష్, గుండె పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

వికలాంగులు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్పీఆర్డీ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా సంక్షేమ అధికారి వి.సంధ్యారాణి
నవతెలంగాణ-సంగారెడ్డి



వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వి.సంధ్యారాణి అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కమిటీ ముద్రించిన 2024 క్యాలెండర్‌ను మంగళవారం డీడబ్ల్యూఓ కార్యాలయం జిల్లా సంక్షేమ అధికారి వి.సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయని తెలిపారు. అంగవైకల్యం శరీరానికే తప్ప ప్రతిభకు కాదన్నారు. వైకల్యం కలిగిన పిల్లలు చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సాహించాలన్నారు. ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య జిల్లా అధ్యక్షులు బస్వారాజు, కార్యదర్శి గోపాల్, జిల్లా కోశాధికారి ఇస్మాయిల్, జిల్లా ఉపాధ్యక్షులు నాగయ్య, రాంచంధర్, కార్యాలయం సిబ్బంది వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.

డిజిటల్ కంటెంట్ పుస్తకాలతో ఉపయోగం

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



బంగారు భవిష్యత్తుకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలు ఎంతో ఉపయోగపడుతుందని వైస్ ఎంపీపీ యాదయ్య అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, వెంకటాపూర్, తోర్నాల, రావురూకుల గ్రామాలలో పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించుట కొరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తన సొంత ఖర్చులతో డిజిటల్ కంటెంట్ పుస్తకాలు అందిస్తున్నారని అన్నారు. పాఠశాలలో చదువుతూ ఇంటికి రాగానే సందేహాలను నివృత్తి చేసుకోవడానికి డిజిటల్ కంటెంట్ పుస్తకాలు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటికే 2516 మందికి పుస్తకాలు పంపిణీ చేశారని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియం చేసుకొని సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కేదారి సదాశివారెడ్డి, ఏల దేవయ్య, కవితా రవీందర్, లక్ష్మీ మల్లయ్య, ఎంపిటిసి ఎర్ర ఎల్లం, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్ , దబ్బెట మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసిన నిరుపేద కుటుంబాన్ని పార్టీ నాయకులు అండగా ఉంటారని పట్టణ కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. మంగళవారం 9 వ వార్డు సుహెల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ లో కష్టపడిన సుహేల్ కుటుంబానికి గాజుల శ్రీనివాస్(మాజీ వార్డ్ మెంబర్) షాహిద్ భాయ్, అమీర్ సహకారంతో వారికి చేయూతనిచ్చామన్నారు. తమావంతు చిన్న సహాయాన్ని వాళ్ళ అమ్మ నాన్నలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాతోపాటు గుంటుకు నర్సింగ్ గుంట కిషన్, కట్ట మిషన్ ఎల్లం, గుంటుకు నవీన్,తదితరులు పాల్గొన్నారు.

వెంకటకాజా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ జోగిపేట



మండల పరిధిలోని అక్సనిపల్లి గ్రామంలో వెంకటకాజా దర్గాలో మంగళవారం అందోల్ జెడ్పీటీసీ కె.రమేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గత రెండు రోజుల నుంచి దర్గాలో కవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమం దర్గాలో జెండా ఎగురవేసి పండుగ ఉత్సవాలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ జగదీశ్వర్, నాయకులు ఆదినారాయణ వర్మ రాంరెడ్డి, నరసింహ రెడ్డి, మహేష్, కిష్ట గౌడ్, ముకుందం గౌడ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్




పాములపర్తి గ్రామానికి చెందిన తుప్పతి(56) పెద్ద ఐలయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మంగళవారం గ్రామ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్యగౌడ్, ఉప్పసర్పంచ్ పద్మ నర్సింలు, వార్డుసభ్యులు క్రాంతి కుమార్, లక్ష్మయ్య, రాజయ్య మల్లేష్ తదితరులున్నారు.

సంపాదన మద్యంపాలు సంసారం వీధిపాలు

- నానాటికీ పెరుగుతున్న మద్యపాన వ్యసనం
- బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు

నవతెలంగాణ- దుబ్బాక

'రోజూ లక్షల రూపాయల విక్రయాలు. గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు సిద్దిపేట జిల్లాలో మందుబాబులు సగటున రూ.826 కోట్ల మద్యం కొనుగోలు చేసి తాగారు. ఈ లెక్కన నెలకు సుమారు రూ.100 కోట్లు అంటే రోజుకు రూ.3 కోట్ల చొప్పున మద్యం అమ్మకాలు జరిగాయి. 2023 డిసెంబర్ 31, ఈ సంవత్సరం జనవరి 1న కోట్ల రూపాయల మేర మద్యం విక్రయాలు జరిగాయి. గతేడాది రోజూ సగటున ఈ రెండు రోజుల్లో విక్రయాలు అధిగమించాయన్నమాట. 2023 ఏడాది చివరి 5 రోజుల్లోనే కోట్ల రూపాయల మేర మద్యాన్ని మందుబాబులు తాగేశారు. ఏడాదంతా కలిపితే రూ.వెయ్యి కోట్ల పైచిలుకు విక్రయాలు నమోదైనట్లు అధికారిక లెక్కలే వెల్లడిస్తున్నాయి. మద్యపాన వ్యసనం పెరుగుతుందనడానికి ఈ లెక్కలే నిదర్శనం. పేరుకు జిల్లా వ్యాప్తంగా ఉన్నవి 100 మద్యం దుకాణాలే. వేల సంఖ్యలో ఉన్న బెల్ట్ షాపుల్లో అనధికారికంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. రెండేళ్ల క్రితం లెక్కలతో పోలిస్తే ఇప్పుడు ఈ సంఖ్య మరింత అధికంగా ఉంటుందనేది అంచనా.





సంపాదనలో సగం మద్యానికే ఖర్చు

చాలా మంది తమ సంపాదనలో ఎక్కువ భాగం మద్యానికే ఖర్చు చేస్తున్నారు. తాగేందుకు అవసరమైన డబ్బులులేని సందర్భంలో కుటుంబ సభ్యులతో ఘర్షణలకు దిగుతున్నారు. అంతిమంగా గృహహింసకు, వేధింపులు, హత్యలకు కారణమవుతున్నాయి. వేలాది కుటుంబాలు ఈ ఊబిలో చిక్కుకొని ఆర్థికంగా చితికి పోతున్నాయి. పట్టుమని పదహారేళ్ల కూడా నిండకుండానే యువత మద్యానికి అలవాటుపడటం మరో ప్రమాదకర పరిణామమని, యుక్త వయసు వచ్చేనాటికి మద్యానికి బానిసలుగా మారుతుండడంతో వారు ఎందుకు కొరగాకుండా పోతున్నారని పలువురు మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

యుక్తవయసులోనే వితంతులుగా..

పట్టణాలు, పల్లెలన్న తేడా లేకుండా కిరాణాషాపులు, కల్లుదుకాణాల మాటున నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల్లో పగలు, రాత్రి అన్న తేడా లేకుండా దొరుకుతుండడంతో ఎక్కువ మంది మద్యానికి బానిసలయ్యారు. 30 నుంచి 40 ఏళ్ల వయసులోనే అనారోగ్యంబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. పలువురు మహిళలు యుక్త వయసులోనే వితంతులుగా మారుతున్నారు. పరిస్థితి చేయిదాటుతోంది. ఎంతోమంది మహిళలు తమ పసుపు కుంకుమలను కోల్పోతున్నారంటే మద్యం ఎంత నష్టం చేస్తుందో అర్థం చేసుకోవచ్చు.

సరదాగా మొదలై వ్యసనంగా..


మద్యం తాగే అలవాటు పదో తరగతి ప్రాయం నుంచే మొదలవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. వీరిలో చాలామంది సంపాదించేస్థాయికి చేరుకునే 20 ఏళ్ల వయసులోనే వ్యసనపరులవుతున్నట్లు తేల్చాయి. మొదట స్నేహితుల బలవంతంతోనే సరదాగా మొదలు పెడుతున్నారు. తర్వాత అది వ్యసనంగా మారుతోంది. ఒక్కోసారి తగినంత డబ్బులు లేక ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నవారు లేకపోలేదు. ఫలితంగా యువశక్తి నిరుపయోగమవుతోంది.

నిత్యం మద్యం సేవనం

నిత్యం మద్యం తాగుతూ అనారోగ్యాలబారిన పడుతున్న కారణంగా వైద్యానికి అయ్యే ఖర్చు ఆయా కుటుంబాలకు అదనపు భారంగా మారుతోంది. ఎంతోమంది గుండె జబ్బులు, పక్షవాతం, కాలేయ సమస్యల బారిన పడుతున్నారు.

అధికారుల కంటి తుడుపు చర్యలు

ప్రజల నుంచి బెల్టు షాపులపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నా ప్రభుత్వ అధికారులు కంటి తుడుపు చర్యలు చేపడుతూ చేతులు దులిపేసుకుంటున్నారు. నామమాత్రపు కేసులతోనే సరిపెడుతున్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా 171 మందిపై 189 కేసులు నమోదు చేశారు. సుమారు 1264 లీటర్ల మద్యాన్ని, 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా చొరవ తీసుకుని విచ్చలవిడి మద్యం అమ్మకాలను నిరోధించాలని, బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- ఫిబ్రవరి 16న సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సంతకాల సేకరణ

నవతెలంగాణ జహీరాబాద్



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ ఐక్యంగా తిప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని మహేంద్ర పరిశ్రమ కార్మిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రికి పంపించే వినతిపత్రంపై మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్స్ పరిశ్రమలో సంతకాల సేకరణ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పొరేట్ల కొమ్ముకాస్తూ కార్మికుల, ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్స్ తెస్తోందన్నారు. నిత్యావసర ధరలు పెరిగినా తగ్గించకపోవడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్స్ తెచ్చి.. ధరలను తగ్గించకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించడం సరైన పద్ధతికాదన్నారు. సమావేశంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు,యూనియన్ గౌరవాధ్యక్షులు బీరం మల్లేశం, అడ్వైస్ జర్ ఎస్.మహిపాల్,వర్కింగ్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు వంశీ కృష్ణ, బాబు, మహేశ్వర్, రాజేష్ తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

- ప్రొడక్షన్లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి
- కార్మికుల పోరాటానికి యూనియన్ల మద్దతు
- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదని యాజమాన్యానికి అల్టిమేటం

నవ తెలంగాణ-కొండాపూర్



వేతన ఒప్పందం సందర్భంగా యాజమాన్యం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారులో గల ఎస్‌జీ పరిశ్రమ ఎదుట కార్మికులు ధర్నా చేశారు. ప్రొడక్షన్లో పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులకు యూనిఫామ్, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలన్నారు. ధర్నా అనంతరం యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు జి.సాయిలు మాట్లాడుతూ ఎస్‌జీ పరిశ్రమ యాజమాన్యంతో యూనియన్ ఆధ్వర్యంలో చర్చలు జరిపితే కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. స్థానిక కార్మికులకు తక్కువ వేతనమిస్తూ.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారికి ఎక్కువ వేతనాలు ఇస్తూ అన్యాయం చేస్తోందన్నారు. కార్మికుల మధ్య విభజన చేసి శ్రమ దోపిడీకి పాల్పడుతోందన్నారు. ప్రొడక్షన్లో ఆపరేటర్లుగా పని చేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ఎస్‌జీ పరిశ్రమ కార్మికులకు యూబీ గోల్కొండ, క్రౌన్‌కాల్స్ వర్క్ యూనియన్ల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. యాజమాన్యం వేతన ఒప్పందాన్ని, ఇతర సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూబీ గోల్కొండ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ రాందాస్, క్రౌన్ యూనియన్ జనరల్ సెక్రెటరీ రమేష్, కాల్స్ బర్గ్ యూనియన్ జనరల్ సెక్రెటరీ దయానంద్, నాయకులు శ్రీధర్ గౌడ్,మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి,అలీ భాయ్, పాండు, సిఐటియు మండల నాయకులు రాజయ్య, నరసింహారెడ్డి మరియు ఎస్జీ యూనియన్ నాయకులు మల్లేశం, లక్ష్మీకాంత్ గౌడ్ ప్రభాకర్ ఫయా జ్ రవి కార్మికులు పాల్గొన్నారు.

బాలకార్మికులకు విముక్తి కల్పించాలి

నవతెలంగాణ - మెదక్



బాలకార్మికులకు విముక్తి కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ సిడిపిఓలు, సూపరవైజర్లు, ఎన్జీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటుక బట్టీలలో, రోడ్ల పై భిక్షాటన చేసే చిన్నారులు, చిన్నారుల అక్రమ రవాణాలను గుర్తించి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పునరావాసం కల్పించాలన్నారు. చిన్నారుల సంక్షేమానికి కృషిచేయాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో తనిఖీలు, పిల్లలలో పోషణ లోపం అంశాల పైన, ప్రతి సూపరవైజర్, సిడిపిఓ లు కచ్చితంగా నెలకి 20 నుంచి 25 అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మికి ఎక్కువ మంది హాజరయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇతర రాష్ట్రాల పిల్లలను ఘర్ పోర్టల్ లో నమోదు చేసి వారి సొంత రాష్ట్రంకి పంపించి స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. పోక్సో కేసులలో భాగంగా కాంపెన్షన్ త్వరగా అందేటట్లు చూడాలని ఆదేశించారు. అల్లాదుర్గ్ లో అక్రమ దత్తత కేసులో చిన్నారిని కాపాడి సంగారెడ్డి శిశు గృహములో చేర్పించిన విషయాన్ని శిశు సంక్షేమ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రామాయంపేట పరిధిలో 5 ఏళ్ల అనాథ బాబును శిశు గృహమునకు చేర్పించడం జరిగిందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, సిడిపిఓలు, పద్మ లత, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పంటల మార్పిడితోనే అధిక దిగుబడులు

నవతెలంగాణ వట్‌పల్లి



పంటల మార్పిడితోనే అధిక దిగుబడులు వస్తాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్స్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్, సాహిక్ అహ్మద్ భాష, డాక్టర్ టి శోభారాణి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం సంగుపేట రావేప్ విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ చౌహన్ అధ్యక్షతన రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్, పత్తి, నువ్వు, వరి, పొద్దుతిరుగుడు, జొన్న పంటల సాగు విధానాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒకసారి పంటల మార్పిడిని తప్పకుండా చేపట్టాలన్నారు. సేంద్రియ ఎరువులు, పశువుల పేడ, జీవన రసాయన ఎరువులతో మొక్కలకు పోషకాలు అందడంతో పాటు భూమిలో అధిక సాంద్రత పెరుగుతుందన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను, ప్రొఫెసర్స్‌ను రావాపే విద్యార్థులు శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ. హార్టికల్చర్ సైన్స్ ఆరువాక కేంద్రం సరిత. నూజివీడు ఏరియా మేనేజర్ నరసింహారెడ్డి. మండల వ్యవసాయ అధికారి రమేష్ చౌహన్. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు.మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. బి ఆర్ ఎస్ నాయకుడు బసవరాజు. గొర్రెకల్ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోలీస్ శేఖర్. గౌతాపూర్ సర్పంచ్ మహమ్మద్ ఖయ్యూం. ఆయా గ్రామాలకు చెందిన రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిపల్లె అభివృద్ధికి ప్రతీక

నవ తెలంగాణ - అమీన్ పూర్



దశాబ్ది కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు పార్టీలకతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు సమానంగా నిధులు కేటాయించామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండలంలోని పటేల్‌గూడ, కిష్టారెడ్డి పేట, ఐలాపూర్, గండిగూడెం, దాయార, వడక్పల్లి గ్రామాలలో రూ.5.50 కోట్లతో చేపట్టిన సీసీరోడ్లు, కమ్యూనిటీ హాల్లు, యూజీడీలను ఆయన ప్రారంభించారు. రూ.25 లక్షలతో చేపట్టనున్న ఐలాపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడంతో పాటు ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ దేవానంధం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు మల్లేష్, నితీశా శ్రీకాంత్, పట్నం నర్సమ్మ, భాస్కర్ గౌడ్, లలిత మల్లేష్, కృష్ణ, రాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరిలో కాండంతొలిచే పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్



వరిలో కాండం తొలిచేపురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం నారాయణరావుపేట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో తోర్నాల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలతో కలిసి వరి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి వరిలో ఉధృతం అవుతున్న కాండం తొలిచే పురుగు యాజమాన్య పద్ధతులు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ .ఎస్. శ్రీదేవి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ జక్కుల విజయ్, శాస్త్రవేత్త లు రమాదేవి, సరిత, ఏవో రమని, ఏఈఓ నాగార్జున రైతులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా పాత పంటల జాతర

అడుగడుగునా డీడీఎస్ పాతపంటల జాతరకు ఆదరణ
నవ తెలంగాణ జహీరాబాద్





డీడీఎస్ ఆధ్వర్యంలో పాత పంటల జాతర జోరుగా సాగుతోంది. అడుగడుగునా డీడీఎస్ పాతపంటల జాతరకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోంది. పాత పంటల రక్షణకు డీడీఎస్ చేస్తున్న కృషి అభినందనీయమని అర్జున్ నాయక్ తండా సర్పంచ్ శాంతి బాయ్ అన్నారు. మంగళవారం మండలంలోని అర్జున్ నాయక్ తండా, మూడు తండాలలో పాత పంటల జాతర కొనసాగింది. ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతరకు ఘనస్వాగతం పలికారు. తృణధాన్యాలను రక్షించేందుకు డీడీఎస్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తండాలను దత్తత తీసుకొని గిరిజనులను ఆర్థికంగా ఆదుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. 24 సంవత్సరాలుగా డీడీఎస్ చేస్తున్న కృషిలో భాగంగా విదేశాలు కూడా చిరుధాన్యాల విలువను తెలుసుకుంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డీడీఎస్ జాతర కన్వీనర్ వినయ్ కుమార్, సిబ్బంది అమ్మిరి భాయ్, రాజీవ్ భాయ్, మంజుల, నరసమ్మ లక్ష్మమ్మ, చుక్కమ్మ, పూలమ్మ, అల్లోల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి



నవతెలంగాణ-జోగిపేట

త్వరలో జరుగనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని ఆందోల్ జోగిపేట ఆర్డీవో పాండు సూచించారు. అందోల్ తహసీల్దార్ ఆంటోనీ డియోనిసియో, సీఐ నాగరాజులతో కలిసి ఆందోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను వారు మంగళవారం సందర్శించారు. కళాశాల ఆవరణలోని వసతులు, భోజనశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థునులకు సూచించారు. కష్టపడి చదువుకొని కళాశాలకు, పాఠశాలలకు, తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థునులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ గంగాధర్, ఉపాధ్యాయులు అజ్మత్ బేగం, సునీత, డిబి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-పటాన్‌చెరు

నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక వసతులతో కూడిన భవనాలు నిర్మిస్తున్నామని.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ గ్రామంలో కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం, రూ.60 లక్షలతో వీకర్ సెక్షన్ కాలనీలో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి ద్వారా ప్రభుత్వ విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణు గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, పంచాయితీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ ఎంపవర్మెంట్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ మంగళ వారం 'ఉమెన్ ఎంపవర్మెంట్ పోస్టర్' విడు దల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళను ప్రధానమంత్రి చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు సుభాప్రావు పటేల్, శివకుమార్, నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్, సంక్షేమ హాస్టల్, గురుకుల హాస్టల్స్ మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఐటిఐ చౌరస్తా నుంచి కలెక్టర్ వరకు ర్యాలీ నిర్వహించి.. ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఏడాది కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన మెస్ బిల్లులు సమారు రూ.5600కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదన్నారు. వార్డెన్లు అప్పులు తీసుకు వచ్చి హస్టల్స్ నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరేండ్ల నుంచి రాష్ట్రంలో రూ.7700 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయం బర్స్ మెంట్స్ విడుదల కాలేదన్నారు. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.విద్యారంగానికి బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని.. ప్రభుత్వ పాఠశాలలో తొలగించిన స్కావెం జర్‌లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను భర్తీ చేయా లన్నారు. లేని యెడల చలో అసెంబ్లీ, ప్రజా దర్బార్ ముట్టడిస్తామని హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, జిల్లా నాయకత్వం రాజేష్, వాణి, సాక్షి, రవి, కిరణ్ గౌడ్, అజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులుగా నాగభూషణం

బీరయ్య యాదవ్‌కు సంఘం మద్దతు..



నవతెలంగాణ-సంగారెడ్డి

నాయీ బ్రాహ్మణ సంఘం (500/82) జిల్లా అధ్యక్షులుగా మామిళ్ల నాగభూషణం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సమావేశం మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కెమిస్ట్రీ భవన్‌లో మంగళవారం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితుడిగా బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ హాజరయ్యారు. కాగా ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులు ఎన్నికైన మామిళ్ళ నాగభూషణం మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో నాయి బ్రాహ్మణ సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణ కులంలో పుట్టిన కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడాన్ని స్వాగతించారు. ఇది బీసీలకు గొప్ప గౌరవ మన్నారు. బీసీలకు, బీసీల్లోని అన్ని కులాలకు తగిన రాజకీయ వాటా రావాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున పోటీ చేయడానికి బరిలో ఉంటున్నానని.. నాయీ బ్రాహ్మణ సోదరులందరూ సంఘం తరపున తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇందుకు జిల్లా కార్యవర్గం, రాష్ట్ర అధ్య క్షులు పాల్వాయి శ్రీనివాస్ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ.. బీఆర్ఎస్ నుంచి బీర య్య యాదవ్‌కు ఎంపీ టికెట్ ఇస్తే.. తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపిం చుకుంటామన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం మద్దతు ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయి, జిల్లా కమిటీ అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం, ప్రధాన కార్యదర్శి రాజారామ్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కాంతం, సత్తయ్య, నూతన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాజారాం, కార్యదర్శిలు రవి, కార్యదర్శిలు విష్ణు వర్ధన్, కోశాధికారి సత్తయ్య, ఉప కార్యదర్శి వీరన్న, కోశాధికారి కృష్ణ, కమిటీ సభ్యులు విరన్న, మురళి, దత్తు, నర్సింలు, గంగారాం రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు, రమేష్, నర్సింలు, మండల ఇంచార్జిలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో దొంగతనాలు అరికట్టొచ్చు



నవతెలంగాణ-న్యాల్‌కల్

సీసీ కెమెరాలతో దొంగతనాలను అరికట్టొచ్చని హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు అన్నారు. మిర్జాపూర్(బి) గ్రామంలో సీసీ కెమెరాల బిగింపు పూర్తి దశకు చేరు కోవడంతో.. ఆయా ఏర్పాట్లను ఎస్ఐ మంగళవారం పరిశీలించారు. సీసీ కెమరాలు అందుబాటులోకి వస్తే.. మిర్జాపూర్ (బి) గ్రామపంచాయతీకి పూర్తి భద్రత ఉంటుందన్నారు. త్వరలోనే సీసీ కెమెరాలను ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని సర్పంచ్ నిర్మలా జగనాథ్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడి



నవతెలంగాణ-గుమ్మడిదల

వరిసాగులో వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్‌రావు అన్నారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రస్తుతం వరి నారుమడ్లు మరియు నాట్ల దశలో ఉన్నద న్నారు. కొత్తపల్లి గ్రామంలో వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేసిన వరి పంటను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యాసం గిలో ఇప్పటివరకు మండలంలో 850 ఎకరాలు నాట్లు వేశారని సుమారు 5000 ఎకరాలు సాగయ్యే అవకాశాలు వున్నాయన్నారు. వరిలో వెదజల్లే పద్ధతి ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గి.. దిగుబడి కూడా పెరుగుతుందన్నారు.ఈ పద్ధతిలో కలుపు మందులు తప్పనిసరిగా వాడటంతో కలుపు నివారించవచ్చు అన్నారు. అందుకోసం ట్రయఫోమెన్ ం ఇతక్సీసుల్ఫురాన్ కౌన్సిలక్టు 90 గ్రాములు లేదా బిస్పైరిబాక్ సోడియం నామినీగోల్డ్ 100ఎంఎల్ ఎకరాకు వెదజల్లిన 18 నుండి 20రోజుల లోపల పిచికారీ చేయాలని సూచించారు. కాండం తొలిచి వేయబడి ఎర్రగా మారి చనిపోతున్నట్లయితే నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4జీ కెల్డన్ గుళికలు 8 కేజీలు లేదా క్లోంతానిప్రోల్ ఫార్టార్ 4 కేజీలు లేదా కారబోఫురాన్ 3జీ 10 కేజీలు ఒక ఎకరాకు వాడాలన్నారు. మడిలో ఒక గుంట నరుమడికి 1 కేజీ 4జీ గుళికలు వాడుకోవాలన్నారు. జింక్ లోపం కనిపిస్తే.. జింక్ సల్ఫేట్ 2గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం పరిధిలోని పారిశ్రామిక పంచాయతీ గ్రామమైన ఖాజిపల్లీ సర్వే నెంబర్ 181 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మంగళవారం కూల్చివేసినట్టు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ తెలిపారు. తహసీల్దార్ రవికుమార్ ఆదేశాలతో తగిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

జాతిపితకు ఘన నివాళి..











నవతెలంగాణ-జహీరాబాద్

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహాత్ముడి చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

జహీరాబాద్‌లోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి మహాత్మా గాంధీ అందించిన సేవలు అమూల్యమైనవని.. త్యాగాలు అందరికీ ఆదర్శనీమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకులు మిథున్ రాజ్, మాజీ కౌన్సిలర్‌లు మోతిరామ్, రాములునేత, అబ్దుల్లా, యూనిస్, ఝాంగిర్, బండి మోహన్, ఖానాపూర్ సర్పంచ్ రాకేష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హిరు రాథోడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్.చింతల హరికుమార్, డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి సురేందర్‌రెడ్డి.. జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

నారాయణఖేడ్‌రూరల్ : గాంధీ మార్గాన్ని అనుసరిస్తామని డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే స్వగృహంలో గాంధీ వర్ధంఇతి కార్యక్రమాన్ని నిర్వహించి.. ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకుల్లో గాంధీజీ అగ్రగణ్యుడన్నారు. సత్యం, అహింస గాంధీజీ నమ్మే మూల సిద్ధాంతాలన్నారు. ఆ మహాత్ముడి ఆశయాలను ప్రతీ ఒక్కరూ ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, శివరాథోడ్, అడ్వకేట్ సంగన్న,శంకర్ పాల్గొన్నారు.

జిన్నారం : మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి బృందం జాతిపితకు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యా లయం పర్యవేక్షకులు రాములు, సుధీర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్, యువ నేతలు కోరబోయిన నరేష్, కోటేష్ గౌడ్, నీలం లత, ప్రవీణ్, స్వామి, మల్లేష్ యాదవ్ ప్రియాంక, నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : జిల్లా పరిషత్ ప్రాంగణం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంలో గాంధీజీ కీలక భూమిక పోషించారన్నారు. దేశ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేసి.. స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించారని కొనియాడారు. గాంధీ ఆశయాలైన సుపరిపాలనా, గ్రామ స్వరాజ్యం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహ కార్యదర్శి పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారంలోని గాంధీ విగ్రహానికి బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి, కమీషనర్ సంగారెడ్డిలతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బందిపాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటరు జాబితా కోసం రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- లక్డారం క్రషర్ల పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



నవతెలంగాణ-పటాన్‌చెరు

తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించడానికి రాజకీయ పార్టీలు తమ పూర్తి సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. మంగళ వారం సాయంత్రం పటాన్‌చెరు తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి ఫారం -6 ,ఫారం -7, ఫారం -8 ల ప్రాసెస్ ప్రక్రియ, డిస్ పోజల్స్ తీరు తెన్నులు, డిస్పోజల్ ఫైళ్ళను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, పరిశీలించారు. రికార్డు గదిని కలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా వెలువడుతుందన్నారు. ప్రతీవారం పొలిటికల్ పార్టీల సమావేశం జరుగుతుందా? అప్పటి వరకు జరిగిన సమాచారాన్ని అందిస్తున్నారా? ఏవైనా సమస్యలున్నాయా? మీరు పరిశీలించినవి ఏవైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. బీఎల్ఓల విషయమై క్షేత్ర పరిధిలో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. చనిపోయిన వారిని, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు ఆయా నిబంధనల మేరకు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల వారు తమ బీఎల్ఏల జాబితాను అందించాలని సూచించారు. అనంతరం ఫారం 6,7,8 లకు సంబంధించిన ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. మరణించిన ఓటర్లను తొలగించే విషయంలో జాగ్రత్తగా పూర్తి ఆధారాలు, రుజువులు సేకరించి తొలగించాలన్నారు. అదేవిధంగా ఫారం -6 ఓటర్ నమోదుకు సంబంధించి చిరునామా అడ్రస్ ప్రూఫ్, బి ఎల్ ఓ రిపోర్ట్ ఆధారంగా అప్రూవ్ చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావియ్యొద్దన్నారు. లక్డారం క్రషర్లపై ఆక్రమణలపై, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ నివేదిక అనంతరం ఎలాంటి చర్య తీసుకోవాలో నిర్ణయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో దేవుజా, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీల మేనేజర్లు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలకొకసారి ఉచిత వైద్య సేవలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రతీ మూడు నెలలకొకసారి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ పీకేఆర్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం కిష్టారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కాగా ఉచిత వైద్య శిబిరానికి విస్తృతమైన స్పందన లభించింది. 500కు పైగా పేషెంట్లు వచ్చి ట్రీట్మెంట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ... గుండె సంబంధిత జబ్బుల గురించి, జనరల్ వైద్య శిబిరం నిర్వహించినట్టు చెప్పారు. ఈ మధ్యకాలంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని.. పైగా అందుకు సంబంధించిన ట్రీట్మెంట్ లక్షల రూపాయల్లో ఉంటుందన్నారు. అందుకే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ నిర్వాహకులు పీకేఆర్ ట్రస్ట్ వారికి, సేవా దృక్పథంతో వచ్చిన డాక్టర్స్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉచిత వైద్య సేవలు మూడు నెలలకు ఒకసారి కొనసాగిస్తామన్నారు. హాలిస్టిక్స్ హాస్పిటల్ డాక్టర్స్ వచ్చి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.

వీల్‌చైర్‌ల పంపిణీ..

ఉచిత వైద్య శిబిరం సందర్భంగాఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి ఉచిత వీల్‌చైర్‌లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అనుపమ రెడ్డి మాట్లాడుతూ.. నాడు ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పుడు మద్వార్ గ్రామానికి చెందిన భవాని, పోతనపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సాయమ్మలు నడవలేని పరిస్థితిలో కనిపించారని.. వారిని గుర్తించి వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ మరియు వాసవి క్లబ్ మాజీ గవర్నర్ జూకంటి లక్ష్మీ గుప్తా సౌజన్యంతో వారిద్దరికీ వీల్‌చైర్‌లను అందజేసినట్టు చెప్పారు.కార్యక్రమంలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, పీకేఆర్ ట్రస్ట్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



పలువురికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చాకలి మొగులయ్య సతీమణి పార్వతి ఇటీవలే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం మొగులయ్య ఇంటికెళ్లి పరామర్శించారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హనుమాండ్లు సెట్‌కు ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి ఇంటికి రావడంతో ఆయన్ను కూడా ఇంటికెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీ, ఎంపీటీసీ అంజయ్య సాగర్, గ్రామ పార్టీ యువత అధ్యక్షులు బైరు పండరి, బీఆర్ఎస్ నాయకులు బేతయ్య, చంద్రప్ప స్వామి, మోహన్, చంద్రశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన నారాయణఖేడ్ మండల మాజీ ఎంపీపీ కాలేరు బాల కిషన్ ఆనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, సర్పంచ్ జగదీశ్వర్ చారీ, వైస్ ఎంపీపీ సాయి రెడ్డీ, ఉప సర్పంచ్ రాంచందర్ రావు, వార్డు సభ్యులు రజాక్, నర్సింలు, బీఆర్ఎస్ యువత అధ్యక్షులు అంజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ కె.కె రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని పీబీఆర్ హాస్పిటల్ ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపు ణులు డాక్టర్ పి.కృష్ణకాంత్ రెడ్డి జన్మదిన వేడు కలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లగూర్ల శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ వి.వేణుపాల్ రెడ్డి,శేషారెడ్డి పాల్గొని కేక్‌కట్ చేశారు. పుష్పగుచ్చాలుతో ఆయన్ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గీతంలో త్యాగరాజ ఆరాధనోత్సవం





నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ హ్యుమనిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ఆర్ఎస్)లోని ఫెస్ట్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ స్వరకర్త త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, జీఎస్హెచ్ఎస్ డైరెక్టర్ సన్నీ గోస్మాన్ జోస్ జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ, మనోహరమైన ప్రదర్శనల పట్ల తన హర్షాతిరేకాలను వెలిబుచ్చారు. త్యాగరాజ పంచరత్న కృతులలోని అద్భుతమైన రాగాలతో ప్రేక్షకులను లీనం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఆనంద మురళి, శ్వేత ప్రసాద్, కె.చంద్రరావు, లాస్య ప్రియ, మనోజ్ఞ, జ్యోత ర్మయిల మృదు మధుర గాత్రానికి జీఎస్ ఎచ్ఎస్ అధ్యా పకులు డాక్టర్ వై లలిత, సింధూరి, డాక్టర్ సింధూజ, యోషి త బుద్ధ (కూచిపూడి), డాక్టర అక్షయ జనాంస్ (భరత నాట్య ం), డాక్టర్ మైథిలి అనూస్ (మోహినీయాట్టం)ల నృత్య ప్రదర్శనలు తోడే సంగీత కచేరీ ఆహుతు లందరినీ విశేషంగా అలరించింది. చప్పట్లతో ప్రాంగణమంతా ప్రతిధ్వనిం చింది. వాయిద్య కారులు ఐ.ఏ. రేణుకా ప్రసాద్, టీ.పీ. బాలసుబ్రహ్మణ్యం (మృదంగం), కేఎల్ఎన్ మూర్తి (వయొలిన్)తో సహకారం అందించారు. త్యాగరాజ స్వరకల్పనల అందం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శిస్తూ సాగిన ఈ ఆరాధన విజయవంతంగా ముగిసి,ప్రేక్షకులకు మధురానుభూతిని మిగిల్చింది.

కుష్టు వ్యాధిని నిర్మూలించేందుకు చర్యలు



నవతెలంగాణ-జహీరాబాద్

కుష్టు వ్యాధి నిర్మూలనకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు జహీరా బాద్ డిప్యూటీ డిఎమ్అండ్‌హెచ్ఓ శంకర్ అన్నారు. జహీరాబాద్ పట్టణ ంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూ లన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పట్నంలోని కుష్టి వ్యాధిగ్రస్తుల కాలనీలో పండ్లు, దుస్తులు మరియు మైక్రోసెల్లర్ చెప్పల్స్ అందజేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతీయేడు కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ప్రతీగ్రామంలో కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్టు చెప్పారు. ఈయేడు జనవరి 30 వరకు కొత్తగా 109 మంది కుష్టు వ్యాధి గ్రస్థులను గుర్తించినట్టు చెప్పారు. అందులో 80 మంది చికిత్స పొందిగా.. 39 మంది చికిత్స పొందుతున్నారన్నారు. చర్మంపై తెల్లని, ఎర్రని, రాగి వర్ణం కలిగిన మచ్చలు స్పర్శ జ్ఞానాన్ని కోల్పోయి ఉండడం, పరిపెరల్ నరా లలో నొప్పి, వాపు కలిగి ఉండటం ప్రధాన ఈ వ్యాధి ప్రధాన లక్షణాలు అన్నారు. ఈ లక్షణాలు కలిగిఉన్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు లభిస్తాయన్నారు. అనంతరం అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మారుతీ, ప్రతాప్ గౌడ్, రమణ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్స్ సిబ్బంది, విష్ణు వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు సిద్ధివినాయక ఆలయానికి కంచి పీఠాధిపతి రాక

నవతెలంగాణ-న్యాల్‌కల్

కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు స్వామి నేటి(బుధవారం) సాయంత్రం 5 గంటలకు రేజింతల్ సిద్ధి వినాయక ఆలయానికి రానున్నారు. ఈ మేరకు ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. వేద పండితులు 51 పూర్ణకుంభంతో, కలశాలతో రథం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ.. స్వామి వారికి స్వాగతం పలుకుతారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లు



నవతెలంగాణ-చిలిపిచేడ్

బాలికలు మార్షల్ ఆర్ట్స్ శిక్షణలో మంచి గుర్తింపు సాధించడంతో భవిష్యత్తులో ఆత్మస్థైర్యంతో ఉన్నత విజయాలు సాధిస్తారని ఎస్ఓ అంజలి అన్నారు. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఈ నెల చివరితో ముగియనుండడంతో మంగళవారం కస్తూర్బా పాఠశాలలో నైపుణ్యం సాధించిన పలువురు విద్యార్థినిలకు వారియర్ మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్ పోచయ్య విద్యార్థినిలకు పరీక్ష నిర్వహించి బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఓ అంజలి మాట్లాడుతూ మహిళలకు ఆత్మరక్షణ విద్య నేటి తరుణంలో ఎంతో అవసరమని రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అవకాశాన్ని నిరంతరం ఉండేలా కృషి చేయాలని ఆమె ఆశించారు. కార్యక్రమంలో మాస్టర్లు మురళి, మహేష్ గౌడ్, సంజన, శృతి, వర్షిత, ఉపాధ్యాయులు ఉమా, మహేశ్వరి పద్మావతి, ప్రశాంతి, మంజుల, మధులత, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో గొర్రెలకు వ్యాధి నివారణ టీకాలు

- ఏడి వెంకటయ్య



నవతెలంగాణ-నర్సాపూర్: త్వరలో గొర్రెల పెంపకం దారులకు నీలి నాలుక వ్యాధి టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఏడి వెంకటయ్య అన్నారు. మంగళవారం నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాకు నీలి నాలుక వ్యాధి టీకాలు 3,39,903 డోసులు వచ్చాయని తెలిపారు. త్వరలో నీలి నాలుక వ్యాధితో బాధపడుతున్న గొర్రెలకు ఈ టీకాలను వేయించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి లక్షణాలు గొర్రెలలో జ్వరం ఎక్కువగా రావడం మూతి వాపు, మూతి పుండ్లు పూత రోగం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న గొర్రెలలో నాలుక నీలిరంగుకు మారుతుందన్నారు. దీనితో నీలి రంగు వ్యాధి అని గుర్తించవచ్చని ఆయన తెలిపారు. వ్యాధి లక్షణాలు గమనించి వెంటనే పశువైద్యులను సంప్రదించి తగు చికిత్స చేయిస్తే వ్యాధి సోకిన గొర్రెలు చనిపోకుండా కాపాడుకోవచ్చున్నారు. ఏడి జనార్దన్ రావు ఉన్నారు.

కార్మికుల సమ్మె జయప్రదం కోసం సంతకాల సేకరణ

నవతెలంగాణ-టేక్మాల్

ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు పిలుపునిచ్చారు. మంగళవారం టేక్మాల్ మండలంలోని బొడ్మాట్‌పల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా బి.బస్వరాజు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆల్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా పేరుతో దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ బంధు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మెలో అన్ని ట్రేడ్ యూనియన్స్ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను, విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో కాలపరిమితే ముగిసిన అన్ని షెడ్యూల్ పరిశ్రమలకు వెంటనే కనీస వేతన జీవోలు ప్రకటించాలన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలన్నారు. రోజుకు 600 కనీస వేతనం కూలీ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బకాయి ఉపాధి కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని ఈ సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశం డిజిటల్ దేశంగా మారుస్తామని చెప్పి స్వచ్ఛభారత్ పేరుతో గొప్పలు చెప్పుకొంటుందన్నారు. గ్రామీణ స్థాయిలో స్వచ్ఛ కార్మికులుగా పారిశుద్ధ కార్మికులు పనిచేస్తూ... గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా పచ్చదనంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. వారి జీతాలు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. ప్రమాద బీమా, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పని భద్రత పర్మినెంట్ వంటి సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కార్మిక కనీస వేతనాల చట్టాలు అన్ని రంగాల కార్మికులకు అమలయ్యే విధంగా చూడాలన్నారు. కనీస వేతనం



రూ.26,000 ఇవ్వాలన్నారు. దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16వ తేదీన కార్మిక రంగం నిర్వహిస్తున్న సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై కళా బృందాల ద్వారా అవగాహన



నవతెలంగాణ-నార్సింగి: నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీల సహకారంతో కళాజాత బృందాలు మంగళవారం ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డీపీఎం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ డానియల్‌ల ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణ పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కనకదుర్గ కళా సమితి, భుజంగం పొన్నాల బృందంల వారు మండల పరిధిలోని జప్తి శివునూర్ గ్రామ సెంటర్‌లో ఉదయం 8 నుంచి 10 గం. వరకు ఆట పాటలతో అవగాహన కల్పించారు. ప్రజలు హెచ్ఐవీ, ఎయిడ్స్‌ల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని, సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు సురక్ష కేంద్రానికి వెళ్లాలని, హెచ్ఐవీ గర్భిణీలు పీపీటీసీటీ సెంటర్లకు వెళ్లాలని సూచించారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని సూచించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ ఏ విధంగా సోకుతుందో ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భుజంగం, చామంతి, మురళి, విధమౌలి, ఓంకార్, గ్రామ సర్పంచ్ షరీఫ్ షేక్, మెదక్ స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఓ ఆర్డబ్లు విజయ, రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మెదక్: కల్లుగీత కార్మిక సంఘం 2024 నూతన సంవత్సర క్యాలండర్‌ను కల్లు గీత కార్మిక సంఘం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎక్సైజ్ ఈఎస్ రజాక్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం క్యాలండర్ రూపొందించడం అభినందనీయమన్నారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని జీవితాన్ని తెలియజేసే విధంగా కల్లు గీత వృత్తిని ప్రతిభిందించేలా, వారి పోరాటాలు అనుభవాలను తెలియజేసే విధంగా క్యాలండర్ రూపొందించారన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యలను, ఉపాధి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ పనిచేస్తున్న సంఘం నాయకులను అభినందించారు. అలాగే కార్మికుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేయడం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ సీఐగా రంగ కృష్ణ



నవతెలంగాణ-నర్సాపూర్: నర్సాపూర్ సిఐగా రంగకృష్ణ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు నర్సాపూర్ సీఐగా పనిచేసిన షేక్ లాల్ మదార్ బదిలీపై హైదరాబాద్ కమిషనరేట్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో గజ్వేల్ సిఐ-2 గా పనిచేసిన రంగకృష్ణ నర్సాపూర్ సిఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటానని ముఖ్యంగా సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు తమకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

సర్పంచుల చేసిన పని బిల్లులను అందించాలి

- మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-చేగుంట: చేగుంట మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు చేసిన పనులకు ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బిల్లులు ఇప్పించాలని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. డిసెంబర్ 31వ తేదీన సర్పంచుల పదవి కాలం ముగుస్తుందని, ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ప్రత్యేక అధికారులను నియమిస్తారన్నారు. గడచిన ఐదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధికి ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, అభివృద్ధి పనులకు అప్పులు చేసి, వడ్డీలకు తెచ్చి పనులు చేపట్టామన్నారు. ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో సర్పంచులందరం ఇబ్బందులు పడ్డామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు తక్షణమే అందేలా కృషి చేయాలన్నారు.సంబంధిత అధికారులు కూడా సహకరించాలని వారు కోరారు.

ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన ఆర్డిఓ, డిపీఓలు

- సర్వే నంబర్ 1 లో అక్రమణల తొలగించేందుకు ఆదేశాలు
- ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్.





నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని ప్రభుత్వ స్థలాలను మెదక్ జిల్లా ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ , డిపిఓ సాయి బాబాలు పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో సర్వేనెంబర్ 1 లో సర్వే చేసిన మ్యాప్ ప్రకారం, అందులో మోడల్ స్కూల్ వద్ద అక్రమణం జరిగితే వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయనే విషయం తెలియడంతో ఈ స్థలాలను పరిశీలించామన్నారు. జీవో నెంబర్ 58, 59లలో ప్రకారం వెరిఫికేషన్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన భూములను వెంటనే రికవరీ చేయాలని ప్రజలు అధికారులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేస్ బాయ్ ఎంపీడీవో రఫిక్ నన్నిసా పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు , నాయకులు ఆర్ఎన్ సంతోష్ కుమార్ రాజేందర్ గౌడ్, దాచ సంఘమేశ్వర్, దేవేందర్, సంగప్ప మాణిక్యం, గంగారెడ్డి, మల్గొండ చంద్రశేఖర్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ప్రమాద బీమా పరిహారం చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం



నవతెలంగాణ-మెదక్

మత్స్యకారుల ప్రమాద బీమా పరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం డిమాండ్ చేశారు. మంగళవారం మత్స్యకారుల ప్రమాద బీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 2020 నుంచి చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెల్లించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 49 మంది ప్రమాదంలో చనిపోయారని, వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5.లక్షల చెలించాలన్నారు. 2022 డిసెంబర్‌లో మత్స్యకారుల సహకార సంఘం రాష్ట్ర కార్యాలయం కమిషనర్‌కు కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారని, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, కానీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మూడేళ్ల నుంచి రావాల్సిన ప్రమాద బీమా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు రిలే నిరహారదీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంగమేష్, లింగం, విమోచన, మమత, యాదమ్మ, భాగ్య, నాగమణి, చిలకమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అధికారులను నిలదీస్తే కో ఆప్షన్ పెత్తనమేంటీ?

నవతెలంగాణ-టేక్మాల్





సమస్యలపై అధికారులను నిలదీస్తే కో ఆప్షన్ సభ్యుడి పెత్తనమేందని టేక్మాల్ సర్పంచ్ ఎలా కుర్తి సర్పంచ్ శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి, నేల్చుగొండ సర్పంచ్ నారాయణలు కోఆప్షన్ సభ్యులు యూసుఫ్‌ను నిలదీశారు. మంగళవారం టేక్మాల్ ఎంపీపీ చింత స్వప్న రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో, అధికారుల తీరుపై సర్పంచులు మండిపడ్డారు. ఐదు సంవత్సరాలుగా విద్యుత్, విద్య రెవెన్యూ వ్యవస్థపై పలుమార్లు సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కరించాలని, అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు. తమ పదవీకాలం ముగుస్తున్నా గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. భూ రికార్డులు సవరించాల్సిన అధికారులు తమ చేతుల్లో లేదని చేతులెత్తేయడం, విద్యనందించాల్సిన అధికారులు ఏకోపాధ్యాయ పాఠశాలలను గాలికి వదిలేసినా ఎంఈఓ, విద్యుత్ తీగలు యమపాశాల ఇళ్ళ మీద నుంచి వెళుతున్నా ఏఈలు పట్టించుకోలేదన్నారు. మొక్కలు నాటకుండానే బిల్లులు చేస్తున్నా, ఏపీవోలు క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ లు విధులపై నిర్లక్ష్యం వహించినా పట్టించుకోలేదన్నారు. పిల్లల ఆలన పాలన చూడాల్సిన అంగన్వాడీ టీచర్లు గ్రామాలను వదిలి పట్టణాల్లో నివసించడం వంటి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అధికారులు కొంతమంది రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ తమ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనుల కోసం చేపట్టిన నిధులు మంజూరు కాలేవని, సర్పంచ్‌లు అప్పుల పాలయ్యారని వారు వాపోయారు. అనంతరం సర్పంచ్‌లను సన్మానించారు. సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, వైద్యాధికారి ఏవో రాంప్రసాద్ తహసీల్దార్ కృష్ణ ఎంపీటీసీలు, వాణి రమేష్, మోహన్, సురేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మదర్‌లు ఉన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- ఎదుల్లాపూర్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారంభం



నవతెలంగాణ-నర్సాపూర్

కేసీఆర్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణతో కలిసి సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిలో మండలంలోని ఎదుల్లాపూర్ జిల్లాలోనే ముందుందన్నారు. ప్రభుత్వ నిధులే కాకుండా స్వంత డబ్బులతో సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసిన సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస చారి, ఎంపీడీఓ భారతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, కేఎచ్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కల్లూరి హనుమంతరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, బీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, మాజీ సర్పంచులు కల్లూరి వెంకటేష్, సునంద రెడ్డి, దంత వైద్యులు కల్లూరి సంతోష్, ఉపసర్పంచ్ పాండురంగం, మర్రి మహేందర్ రెడ్డి, కొత్తపేట యాదగౌడ్, ఎంపీటీసీ దశరథ, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిసెంబర్ 31న సర్పంచుల కాలం పూర్తి

- సర్పంచులను సన్మానించిన ఎంపీపీ మాసుల శ్రీనివాస్





నవతెలంగాణ-చేగుంట

డిసెంబర్ 31వ తేదీన సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో సర్పంచ్‌లను ఎంపీపీ మాసుల శ్రీనివాస్ శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచులను సన్మానించి, గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు చేసిన కృషిని కొనియాడారు. సర్పంచ్‌లకు రావలసిన బిల్లులు వచ్చిన రాకున్నా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. గత పదవి కాలాన్ని గుర్తు చేస్తూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఒక కుటుంబ సభ్యులుగా ఉన్నారని, కరోనా కష్టకాలంలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ప్రజలకు ఎంతో వారధిగా నిలిచారన్నారు. గ్రామాల అభివృద్ధి పనులు పల్లె ప్రకృతి వనాలు, సిసి రోడ్లు, వైకుంఠధామాలు, వీధి దీపాలు, హరితహారంలో మొక్కలు నాటించడం, నర్సరీ ప్లాంటేషన్లను పెంచి ఇంటింటికి ఆరు మొక్కలు అందించారన్నారు. వారు చేసిన సేవలు అభినందనీయమన్నారు. మరోసారి వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనందమేరి, డిప్యూటీ తహసిల్దార్, సర్పంచులు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు, లక్ష్మీ జ్ఞానేశ్వర్, నిర్మల సత్యం, కారంగుల సంతోష సిద్ధిరెడ్డి, హలవత్ స్వాతి శ్రీనివాస్, నీరుడి సత్తెమ్మ, మల్లయ్య, దోషల బాలనర్సు, కుమ్మరి శ్రీనివాస్, నెల్లూరు, మోహన్ రాథోడ్, ఎల్లారెడ్డి, ఊరడి మైపాల్, కాశబోయిన భాస్కర్, కొఠారి అశోక్, దొరగొల్ల రాములు, ఎంపీటీసీలు అయిత వెంకటలక్ష్మి రఘురాం, భక్కి లక్ష్మీ రమేష్, బండి కవిత విశ్వేశ్వర్, బింగి గణేష్, గూటం నవీన్, శంభుని రవి, మెతుకు శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఆలీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

గ్రామపంచాయతీ నూతన భవనానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని నగ్సాన్ పల్లి గ్రామంలో మంగళవారం మంగళవారం రూ.20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సంవత్సరంలోపు పంచాయతీ భవానాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామస్తులు అంగన్వాడి సెంటర్ కమిటీ, ఎస్సీ కమిటీ హాల్, మంజూరు చేయాలని గ్రామస్తులు కోరడంతో త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్మాయిపేట ఎల్లం అధ్యక్షతన ఏర్పాటు సమావేశంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ల పదవీకాలం పూర్తి కావడంతో వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ , వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా , మాజీ సీటీసీ చైర్మన్ దుర్గారెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శ్రీహరి ,ఎంపీటీసీ సారా స్వప్న కిషోర్ గౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ నరహరి పిఆర్ డిప్యూటీ ఈఈ అమరేశ్వర్, ఏఈ ప్రభాకర్, సర్పంచులు ఎల్లం, లింగం గౌడ్, చంద్రశేఖర్ గుప్తా, సంజీవ్, మాజీ తునికి ఆలయ కమిటీ డైరెక్టర్‌లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ్, సంతోష్ , పిఎసిఎస్ డైరెక్టర్లు రాయగిరి, మల్లేశం నాయకులు నర్సింగరావు, అమర్ సింగ్, సుధాకర్, మనోహర్ రెడ్డి, నాయి కోటి శ్యాంసుందర్ రావు, సలీం, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, నరేందర్, శ్రీను కుత్బుద్దిన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ప్రతాప్ గౌడ్, రవి సాగర్, నర్సింలు, రామాంజనేయులు, మల్లేశం, అనిల్, కిరణ్ గుప్తా, రాజు, నర్సింలు, ఆంజనేయులు నాయకులు పంచాయతీ సెక్రెటరీ శైలజ, వివిధ గ్రామా వార్డు సభ్యులు నీరుడి విట్టల్, పెంటమ్మ, లక్ష్మి రవీందర్, లక్ష్మి, వీర మని, లక్ష్మి, రాజయ్య, శైలజ పాల్గొన్నారు.

కరాటే పోటీల విజేతలకు జెడ్పీటీసీ సన్మానం



నవతెలంగాణ-నార్సింగి

హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జనవరి 28న నిర్వహించిన కరాటే పోటీలలో జెడ్పీ హెచ్ఎస్‌కు చెందిన తిప్పనబోయిన ప్రణతి, తిప్పనబోయిన శరణ్య, తాటికొండ గీతిక లు మొదటి స్థానంలో గెలిచి బంగారు పతకం సాధించారు. విజేతలకు కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న సినిమా హీరో సుమన్, గ్రాండ్ మాస్టర్ హరి ప్రసాద్, కరాటే మాస్టర్ సంపత్ కుమార్‌లు బంగారు పతకాలు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. మంగళవారం జెడ్పీహెచ్ఎస్‌లో జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో విజేతలను సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ నేటి ఆడ పిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇది హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం తమ పాఠశాలకే గర్వ కారణమన్నారు. క్రీడలలో ఆసక్తి ఉన్న ప్రతీ విద్యార్థికి సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎస్.మురళి మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు రాజేష్, నర్సంపల్లి అధ్యక్షుడు సత్యం, పాఠశాల పీఈటి శ్రీధర్ రెడ్డి, ఇంచార్జీ పూర్ణచందర్ రావు, పార్టీ నాయకులు యేమికె రాజు, తిప్పనబోయిన రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార సంఘ భవనాల ప్రారంభోత్సవం

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

సహకార సంఘం బలోపేతం కోసం మాసాయిపేట సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవనాలను మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఫర్టిలైజర్‌ను నిల్వ ఉంచడానికి భవనాలను ఏర్పాటు చేయడం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ తిరుమల అనంతరెడ్డి అన్నారు. మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో హైస్కూల్ ప్రాంగణంలో మన ఊరు మనబడి కింద మంజూరైన రూ.64.50 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల సముదాయాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు విశాలమైన గదులను ఏర్పాటు చేస్తామన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి నైపుణ్యం గల స్థాయికి ఎదగాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన నిధులతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉండకపోయినా అందరికి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దే విధం గా కృషి చేస్తానన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మన్సూర్, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి , సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

- చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తెలిపారు. మాసాయిపేట మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంగళవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అంతముందు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజక సంఘం అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి ఆదుకుంటామన్నారు. దోబీ ఘాట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. 50 ఏళ్లు నిండిన రజక సంఘం మహిళలకు పింఛన్ ఇప్పించాలని ఆ సంఘం అధ్యక్షులు కోరారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ చాకలి ఐలమ్మను గుర్తించి భవనాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు రజక సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంఘ స్వామి, మండల అధ్యక్షుడు సోమేష్, గౌరవ అధ్యక్షులు సత్తయ్య, ఉపాధ్యక్షులు నర్సింలు, కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు రవి పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నంగునూరు

పదోతరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సూచించారు. మంగళవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పంపించిన డిజిటల్ కంటెంట్ మెటీరియల్‌ని పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎద్ద సోమిరెడ్డి, రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగంగౌడ్, నాయకులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, మహేందర్ గౌడ్, రహీం పాషా, కాశబోయిన సంపత్, వుల్లి చిన్న మల్లయ్య, బీఆర్ఎస్, బీఆర్ఎస్వై నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని పాలమాకుల, రాజగోపా లపేట, ముండ్రాయి గ్రామాల్లో వరి పంట పొలాలను మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. వరిలో మొగిపురుగు (కాండం తొలిచే పురుగు) ఉధృతి ఎక్కువగా ఉందని గమనించారు. మొగి పురుగు యొక్క ఉధృతి తగ్గించడానికి చేపట్టవలసిన నివారణ చర్యల గురించి వ్యవసాయ పరిశోధన స్థానం తొర్నాల నుంచి డాక్టర్ ఉమారాణి రైతులకు తగు సలహాలు సూచనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గీత, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, వరుణ్ వర్మ, రైతు బంధు సమితి అధ్యక్షులు ఐలయ్య, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా బస్టాండ్ల నిర్మాణం

- రూ 2.56 కోట్ల నిధులతో గజ్వేల్ బస్ వే
- రూ 3.81 కోట్ల నిధుల ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణం





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణాల్లో రెండు నూతన బస్టాండ్ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత ప్రభుత్వం ఈ రెండు బస్టాండ్ల నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చేసి అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికలు రావడంతో కొంతకాలం పనులు నెమ్మదిగా జరిగిన ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పట్టణంలో 2014 ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 12 ప్లాట్ఫారాలతో నూతన బస్టాండ్ నిర్మించి ప్రారంభ దశలో ఎన్నికలు వచ్చాయి. దీంతో ప్రారంభం నిలిచిపోయింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్ పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారు. గజ్వేల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు సీఎం కేసీఆర్ నడుము బిగించారు. అప్పట్లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన బస్టాండు, దాని పక్కకి ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహాలను తొలగించి చిరు వ్యాపారులకు వేజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ఆరున్నర ఎకరాల్లో నిర్మించారు. తాత్కాలికంగా గజ్వేల్ పట్టణంలో రేకుల షెడ్డులో కొనసాగుతున్న బస్టాండ్‌పై అనేక కథనాలను నవతెలంగాణ ప్రచురించింది. అప్పటి ప్రభుత్వం గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో బస్టాండ్ నిర్మాణం రూ 5 కోట్ల నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేసి అప్పటి మంత్రి హరీశ్‌రావు అక్టోబర్ నెలలో బస్టాండ్ ప్రారంభించారు. ఇది ప్రయాణికులకు అనుకూలంగా లేదని రాత్రి వేళలో వస్తే మహిళలు ఇతరులు ఇబ్బందులు గురవుతారని సీపీఎం పార్టీతో సహ ఇతర ప్రజా సంఘాలు పార్టీలు నిరసనగా దిగాయి. రేకుల షెడ్డు వద్ద గజ్వేల్ పట్టణంలో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావించింది. అక్టోబర్ నెలలో ఈ బస్టాండ్ పనులకు రూ 2.56 కోట్ల నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. దీంతో నిర్మాణ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. గజ్వేల్ బస్టాండ్‌కు రోజుకు 25 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇందులో విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉంటుంది. రాత్రి వేళలో పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బస్టాండ్ వెళ్లాలంటే సాధ్యం కాదని స్థానికులు నిరసనలు తెలపడంతో గజ్వేల్‌లో బస్టాండ్ రూపుదిద్దుకుంటుంది. గజ్వేల్ తాలూకా పరిధిలోని ఎనిమిది మండలాలు, సంగారెడ్డి, రామయంపేట్, మెదక్, తూప్రాన్, తొగుట దుబ్బాక, కామారెడ్డి, సిద్దిపేట తదితర మండలాల నుండి వందలాది ప్రయాణికులు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణిస్తున్న నేపథ్యంలో సరైన బస్టాండ్ అవసరమని స్థానిక ప్రజలు భావించారు. ప్రజల అభిప్రాయం మేరకు బస్టాండ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు బస్టాండ్ పనులను ఎప్పటికప్పుడు పరివేక్షిస్తున్నారు. గజ్వేల్ బస్సు వే పనులు వర్షాకాలం నాటికి పూర్తి అయ్యే అవకాశం కనిపిస్తుంది. అదేవిధంగా దశాబ్దాల కాలంగా ప్రజ్ఞాపూర్‌లోనే బస్ డిపో బస్టాండ్ ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో లేదని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజ్ఞాపూర్ పట్టణంలో మరో బస్టాండ్ నిర్మించాలని సిపిఎం పార్టీ, ఇతర ప్రజా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు దశాబ్ద కాలంగా డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ నెలలో నూతన బస్టాండ్ నిర్మాణానికి రూ 3.81 కోట్ల నిధులు కేటాయించి నిర్మాణ పనులు కొనసాగేలా అప్పటి ప్రభుత్వం చొరువ చూపింది. ప్రజ్ఞాపూర్‌లో బస్టాండు నిర్మాణం వల్ల కరీంనగర్ హైదరాబాద్, గజ్వేల్, సంగారెడ్డి, భువనగిరి, చేర్యాల తదితర ప్రాంతాల నుంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఈ రెండు బస్టాండ్లు పూర్తయితే ప్రయాణికులకు ప్రజలకు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

పది పైసల నాణాలతో మహాత్మాగాంధీ చిత్రం



నవతెలంగాణ-గజ్వేల్

జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా చిన్న పదిపైసల నాణాలతో వినూతన ఆలోచనతో భారీ మహాత్మాగాంధీ చిత్రాన్ని అపురూపంగా రూపొందించి మంగళవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ చిత్రాలు ఎన్నో చిత్రించాను వాటన్నిటికి భిన్నంగా ఈ చిత్రం ఉందన్నారు. నా చిత్ర కళకు పదును పెట్టి ఎందరో స్వాతంత్ర సమరయోధులను, భారతదేశం గర్వించదగ్గ నేతల చిత్రాలను నానా రకాలుగా చిత్రించి ఆ చిత్రం ద్వారా ఒక మంచి సందేశం ఇవ్వడం ఆ సందేశంతో ప్రతి ఒక్కరిలో మంచి మార్పు రావడం ఆనందంగా ఉందన్నారు.

నవతెలంగాణ వార్తకు స్పందన

వెంచర్‌ను సందర్శించిన తహసిల్దార్, ఎంపీఓ



నవతెలంగాణ-బెజ్జంకి

చెరువు కాల్వను ఆక్రమించి..అక్రమంగా వెంచర్ నిర్మాణం శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక మంగళవారం వార్తను ప్రచురించింది. నవతెలంగాణ వార్తకు స్పందించిన తహసిల్దార్ ఎర్రోళ్ల శ్యామ్, ఎంపీఓ విష్ణు వర్ధన్ మండల పరిధి లోని తోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్‌ను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన చెరువు సాగు కాల్వ భూమిని సర్వే చేయించి తగు చర్యలు చేపడుతామన్నారు. ప్రభుత్వ అనుమతుల మేరకు ప్రజలకు ప్లాట్లను విక్రయించాలన్నారు. వెంచర్ నిర్వహాకులు అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

అక్రమంగా బెల్లం అమ్మితే చర్యలు తప్పవు

హుస్నాబాద్ ఎక్సైజ్ సీ ఐ పవన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలో బెల్లం అక్రమంగా గుడుంబా తయారుదారులకు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ హెచ్చరించారు. మంగళవారం హుస్నాబాద్‌కు చెందిన పవన్ కుమార్ అను వ్యాపారిపై జనగాం పరిధిలో కేసు నమోద్ కాగా హుస్నాబాద్ తహశీల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ పవన్ మాట్లాడుతూ దుకాణదారులు బెల్లంను గుడుంబా తయారీదారులకు అమ్మకుడదని, నిబంధనలు అతిక్రమిస్తే గుడుంబా తయారీదారులతో పాటు బెల్లం వ్యాపారులపై కూడా కేసులు నమోదు చేస్తామని సీ ఐ పవన్ హెచ్చరించారు. వ్యాపారులు మేడారం జాతర భక్తులకై అమ్మే బెల్లం క్రయ విక్రయాల రోజు వారీ వివరాలు స్టేషన్‌కు అందజేయాలని నోటీసులు ఇచ్చామని తెలిపారు.

గజ్వేల్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన బి.సైదా



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ సీఐగా బి.సైదా పదవి బాధ్యతలు చేపట్టారు. మంగళవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ అనురాధ సీఐని అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాల న్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దడంలో పోలీసు పాత్ర కీలకమైందన్నారు. కాగా గజ్వేల్ సీఐ-1గా పని చేస్తున్న జాన్ రెడ్డి బదిలీపై ఐజిపి ఎం. జెడ్ ఆఫీస్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా ధర్పల్లి సర్కిల్ నుంచి గజ్వేల్ సీఐగా బి.సైదా బాధ్యతలు తీసుకున్నారు.

రూ.5 వేలు ఇసుక రవాణకు అనుమతులు

అధికారుల వద్ద పలువురి ఇసుక రవాణదారుల పైరవీలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఇసుక రవాణ చేయడానికి అనుమతులు కావాలా? అయితే రూ.5 వేలు ఇస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతులు జారీ చేయిస్తానంటూ మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామానికి చెందిన పలువురు ఇసుక అక్రమ రవాణదారులు పైరవీలు సాగిస్తున్నారని వినికిడి. నెలనెల చెల్లించే వాహనాల ఈఎంఐల కోసం ఇసుక అక్రమ రవాణదారులు అధికారుల అనుమతుల పేరుతో పలువురి వాహనాదారుల వద్ద అడ్డదారులతో రూ.5 వేలు దండుకుంటున్నారని గ్రామంలోని పలువురు ఇసుక రవాణదారులు ఆరోపిస్తున్నారు. దళిత సామాజిక వర్గాల వాహనాలపై కుల వివక్ష చూపుతూ పలువురు వాహనాదారులు అందికాడికి ఇసుక దోపిడికి పాల్పడుతూ అక్రమంగా దండుకుంటున్నారని. పైరవీలకు పాల్పడుతున్న ఇసుక అక్రమ రవాణదారులను అరికట్టాలని గ్రామంలోని పలువురు రవాణదారులు సంబంధిత అధికారులను కోరారు. పలువురి ఆరోపనలపై తహసిల్దార్ ఎర్రోళ్ల శ్యామ్‌ను వివరణ కోరగా అధికారుల అనుమతుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ప్రశ్నించే తత్వం నెర్చుకోవాలని, ఇసుక రవాణ అనుమతులకు వాహనాదారులు నేరుగా దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా అనుమతులు మంజూరీ చేస్తామని తెలిపారు.

శాంతి, అహింసే తన ఆయుధాలు

















నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహాత్మా గాంధీ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో గాంధీ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛ కార్యక్రమాల పై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. హుస్నాబాద్‌కు వచ్చిన అవార్డులలో మున్సిపల్ కార్మికుల కృషి ఉందన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు బట్టలు పెట్టి మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకులో రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ అనిత, మునిసిపల్ కౌన్సిలర్స్ ప్రజా ప్రతినిధిలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

....

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక కోర్టు వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. యువతకు ఆదర్శం మహాత్మా గాంధీ అని భారత దేశం విదేశీ కబంధ హస్తాల నుంచి విముక్తి కోసం ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం తో, అహింసా మార్గంలో భారత దేశానికి స్వాతంత్ర్యం రావడం కోసం మహాత్మా గాంధీ చేసిన కృషి మరువలేనిదన్నారు. మహాత్మా గాంధీ చెడు వినకు,చెడు కనకు,చెడు అనకు అన్న సూక్తులు గొప్పవని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్,కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, శివ కుమార్, కృష్ణమూర్తి, ఉమేష్, సిద్దేశ్వర్, కొమర వెల్లి ప్రవీణ్, వెంకటేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

శాంతి అహింసే తన ఆయుధంగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసవి లింగారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గ్రామంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో గాంధీ అనుసరించిన విధానాలు దేశానికి ఎంతో మేలు చేకూరిందని, శాంతి అహింస వంటి ఆయుధాలను ధరించి ప్రపంచ శాంతికి ఒక దిక్సూచిగా నిలిచారని తెలిపారు వారి ఆశయ సాధన కోసం వారు కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిషలుగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజా అఖిల్ మండల ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పట్టణ కేంద్రంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి, తద్వారా జాతి నిర్మాణానికి మహాత్మా గాంధీ అందించిన అమూల్యమైన సేవలు, త్యాగాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు బొజు రమా రవీందర్, కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన శ్రీను, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, ఐలేని శంకర్ రెడ్డి, యుండి ఆయూబ్, కమిషనర్ ఎం రాజ్ కుమార్, ఏఇ సాయి ప్రణీత్, ఆర్ ఐ కృష్ణ, సిహెచ్ బాల ఎల్లం, జాలిగాం శంకర్, సృజన్, శివ, పున్న సది, బోజు రవీందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో గాంధీ విగ్రహానికి ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి సంజీవులు, పుర్మ ఆగం రెడ్డి, ఉట్లపల్లి శ్రీనివాస్, ఎలుగల మల్లేశం, తుమ్మలపల్లి శ్రీనివాస్, కాటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

సత్యం, అహింస, ధర్మం అంటూ మహాత్మా గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్ అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో దుబ్బాక పురపాలిక కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇస్తారిగల్ల మల్లేశం, సత్తు శ్రీనివాస్ రెడ్డి, బిల్ల బాలరాజు ఉన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ స్వప్న నరేష్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీకి మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు గాంధీజి చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేర్ కనకయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బుర్ర ప్రభాకర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, రవితేజ, రామలింగం, చంద్రమౌళి, వేణు, అబ్దుల్ ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి మంగళవారం ఆర్యవైశ్య మహాసభ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్‌లు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం కార్యదర్శి పుల్లూరి శివ కుమార్, జిల్లా మహిళా విభాగం కోశాధికారి మర్యాల వాణి, జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సేవాదళ్ కార్యదర్శి మర్యాల వీరేశం, వైశ్య నాయకులు కొర్తివాడ రామన్న, గట్టు సదానందం, కొమురవెల్లి విద్యాసాగర్ పాల్గొన్నారు.

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో...

గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుల్లూరు శివకుమార్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్ , వైస్ ప్రెసిడెంట్ జూలూరి సమ్మోహన్, సెక్రెటరీ బుక్క శివ, సంతోష్, ట్రెజరర్ తోట మణి పవన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....

మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ లో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, దాసరి రాజు, గయాజుద్దీన్, దాస అంజయ్య, సంపత్, రాకేష్, రాకేష్ రెడ్డి, నజ్జు, బైరి సాయి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు 2024 విద్యాసంవత్సరం ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు మంగళవారం తెలిపారు. సుమారు 69 మంది విద్యార్థులు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు హజరవుతున్నారని హిమబిందు తెలిపారు.

ఆదర్శలో 6 నుంచి..

మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో పిబ్రవరి 6 నుండి 9 వరకు ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ హర్జీత్ కౌర్ తెలిపారు. సుమారు 67 మంది విద్యార్థులు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు హజరవుతున్నారని హర్జీత్ కౌర్ తెలిపారు.

క్రీడల పట్ల విద్యార్థులు శ్రద్ధ చూపాలి



నవతెలంగాణ- గజ్వేల్

క్రీడల పట్ల విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అనేక ఉద్యోగ అవకాశాలు వస్తాయని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో మంగళవారం బాలికల ఎడ్యుకేషన్ హబ్ లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి బాలికల సీనియర్ కోకో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో కూడా విద్యార్థిని విద్యార్థులు రాణించి అనేక ఉద్యోగ అవకాశాలు పొందిన వారు ఉన్నారన్నారు. క్రీడలు అనేది ప్రతి విద్యార్థికి అవసరమని మానసిక ఉల్లాసానికి ఎంతో అవసర పడుతుందన్నారు. గత ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించిందన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం గజ్వేల్ పట్టణంలో క్రీడా గ్రామం ఏర్పాటు చేసినందుకు 25 ఎకరాల భూమిని కూడా కేటాయించిందన్నారు. అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ క్రీడలతోనే బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ గజ్వేల్ పెద్ద పేరు తెచ్చిందని ఇటీవల 49వ కబడ్డీ పోటీలను గజ్వేల్ లో నిర్వహించామన్నారు. గ్రామీణ క్రీడాకారులను బయటకు తీసేందుకే క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, శ్యామల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అమరులను స్మరించుకోవడం అందరి బాధ్యత



నవతెలంగాణ-మెదక్

దేశం కోసం ప్రాణాలర్పించి అమరులైన అమరవీరులను స్మరించుకోవడం అందరి బాధ్యత అని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం అమరవీరుల సంస్మరణ దినోత్సం సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీన ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులుగా నిలిచారని, వారి త్యాగాలను గుర్తిస్తూ భావి తరాలకు తెలియజేయడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు, సిబ్బంది, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ పరిధిలో గల కిష్టస్వామి గుట్ట వద్ద కోహెడ మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ తిరుపతిరెడ్డి, అధ్యక్షుడిగా పిస్క శ్రీనివాస్, ఉపాధ్యాక్షుడిగా మొర రాజమౌళి, కార్యదర్శిగా పొన్నాల సురేష్, కోశాధికారిగా వలస రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎర్రవెల్లి రాజేష్, దాసరి నాగభూషణం, కనగండ్ల శ్రీనివాస్, జాలిగాం రాజు, బిల్లం రాములులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌ఓ త్రాగునీరు ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి ప్రభుత్వోన్నత పాఠశాలలో జ్యోతిష్మతి విద్యాసంస్థల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ త్రాగునీరును సర్పంచ్ బోయినిపల్లి నర్సింగ రావు మంగళవారం ప్రారంభించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరందిచాలనే జ్యోతిష్మతి విద్యాసంస్థల సంకల్పం గొప్పదని సర్పంచ్ నర్సింగ రావు కొనియాడారు .పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమ్మ గుడి నిర్మాణానికి దాతల సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్నటువంటి దుర్గమ్మ గుడికి జోరుగా విరాళాలు అందుతున్నాయని సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతల సంజీవరెడ్డి కుమార్తెలు శృతి, దీప్తి, కీర్తిలు, తాత నరసింహారెడ్డి లచ్చవ్వ జ్ఞాపకార్థం రూ:15,116, అలాగే చిట్యాల కొమురయ్య ఎల్లమ్మ దంపతులు రూ:10,116, అలాగే మిట్టపల్లి రమేష్ తండ్రి వెంకటస్వామి అనే వెల్డర్ సొంత డబ్బులతో దేవాలయానికి గేటు తయారుచేసి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళాలు అందించిన వారిని గుడి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మండలంలో మంగళవారం రాత్రి రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పందిల్ల గ్రామంలో పల్లె దవాఖాన, రాముల పల్లెలో గ్రామ పంచాయితీ భవనం, వాటర్ ట్యాంకు, వంగరామయ్యపల్లెలో గ్రామ పంచాయితీ భవనం, వాటర్ ట్యాంకును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్, రాములపల్లి సర్పంచ్ గంగ మదన్మోహన్ రెడ్డి, వంగరమయ్యపల్లి సర్పంచ్ వంగ విజయలక్ష్మి వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినులకు సాయం



నవతెలంగాణ-గజ్వేల్

నిరుపేద విద్యార్థినులకు సాయం అందించామని పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపింది. మంగళవారం గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు కావ్య శ్రీ, నిరుడి శ్రీవాణి అనే విద్యార్థులకు సాయం అందించామని ఉపాధ్యాయులు తెలిపారు. గత సంవత్సరం క్రితం తండ్రి చనిపోగా ఇటీవల తల్లి చనిపోయిందని, తల్లిదండ్రులను కోల్పోయిన వారిని ఆదుకునేందుకు ఉపాధ్యాయుల బృందం 20.000 రూపాయలను విద్యార్థుల పేరిట బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశామన్నారు. డిపాజిట్ చేసి బాండ్లను వారికి అందించామన్నారు. నిరుపేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రేపు (గురువారం) మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఇంచార్జి ఎంపీడీవో ఎండి. మహబూబ్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ప్రకటనలో కోరారు.

నిర్లక్ష్యం చేస్తే ...
కుక్క కాటు అత్యంత ప్రమాదకరం

- ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి
- పది రోజులలో యాంటీ రేబిస్ జనరేట్ అవుతాయి
- పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

నిర్లక్ష్యం చేస్తే కుక్కకాటు అత్యంత ప్రమాదకరమని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్తతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుక్క కాటుకు చికిత్స ద్వారా ఆంటీ రేబిస్ వైరస్ నిర్మూలించవచ్చని స్పష్టం చేశారు. కుక్క కరిచిన అనంతరం ప్రథమ చికిత్సగా సబ్బు, సర్ఫ్ వినియోగించి నీటితో శుభ్రం చేయాలని పేర్కొన్నారు. కుక్క కాటు తర్వాత 0, 3, 7, 14 రోజులలో ఆంటీ రేబిస్ వ్యాక్సినేషన్ నాలుగు సార్లు చేయించుకోవాలని సూచించారు. అయితే కుక్క కరిచిన పది రోజుల తర్వాత యాంటీ రెబీస్ జనరేట్ అవుతాయని, కుక్క కాటుతో ఎలాంటి ప్రత్యేక ఆహార నియమాలు ఉండవని, సాధారణ ఆహారం తీసుకోవచ్చన్నారు. ముఖ్యంగా నిర్లక్ష్యం చేస్తే కుక్క కాటుతో మెదడుపై ప్రభావం చూపుతుందని, ఫిట్స్ వస్తాయని, కాళ్ల చేతులు వణుకుతాయని, పిచ్చిపిచ్చిగా మాట్లాడవచ్చని, కోమాలోకి వెళ్ళవచ్చని, పక్షవాతం రావచ్చన్నారు. కుక్క కాటు తరువాత కొందరికి ఏడు రోజుల్లో జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, గొంతునొప్పి కలుగుతుందన్నారు. అలాగే క్యాన్సర్, డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధుల వాళ్ళకు కుక్క కరిస్తే ఐదవ డోజు 20 వ రోజు వేసుకోవాల్సి ఉంటుందన్నారు. కుక్కకాటుకు చికిత్స తప్పనిసరి అన్నారు. ఎలాంటి అపోహలు వద్దని 10 రోజుల నుంచి 90 రోజుల వరకు లక్షణాలు కనిపిస్తాయన్నారు. అలాగే కరిచిన కుక్కకు 10 రోజుల వరకు పరీక్షించాలని, భయపడటం , అరవటం , కరవటం వంటి లక్షణాలు కుక్కలో కనిపించే అవకాశం ఉంటాయన్నారు. ఇంట్లోని పెంపుడు కుక్క అయితే మాత్రం యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని, కుక్క కాటుతో ఆందోళన చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరమని వివరించారు. అనంతరం సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల పశుసంవర్ధక శాఖ అధికారులను ప్రశంసించారు. కుక్క కాటు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా విద్యార్థి దశ నుంచి చైతన్యం పొందితే భవిష్యత్తులో మెరుగైన వైద్యం పొందేందుకు వీలుటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, ప్రిన్సిపాల్ అనురాధ, పశు వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామి పరిరక్షణ సదస్సును జయప్రదం చేద్దాం

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి
- జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఉపాధి హామి పరిరక్షణ రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండల పరిధిలోని శేరుపల్లిలో ఉపాధి హామీ కూలీలతో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ గ్రామీణ ఉపాధి హామి పరిరక్షణ సదస్సు విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామి చట్టంలో కేంద్ర ప్రభుత్వం మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎమ్ ఎమ్ ఎస్), ఆధార్ బేసిడ్ వేతనాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుందన్నారు. దీని వలన కూలీలు ఉపాధి పట్ల అనాసక్తత కలిగేవిధంగా ప్రభుత్వాలు నెట్టివెస్తున్నయన్నారు. ఉపాధి కూలీలు, అసంఘటిత కార్మికులలు,గృహ నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇలాంటి పరిస్థితులపై ఫిబ్రవరి 2 న దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పరి రక్షణ సదస్సు నిర్వహించేందుకు పూనుకుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పరిరక్షణ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హాజరవుతున్నారన్నారు. అంతేకాకుండా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ టి.గోపాల్ రావు, మానవ హక్కుల వేదిక జాతీయ సమన్వ య కర్త జీవన్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పాల్గొన్నారు.

బూరుగుపల్లి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ చెన్నాగౌడ్‌పై నిధుల దుర్వినియోగం విషయంలో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం మెదక్ కలెక్టర్ రాజర్షి షాకు 2, 3, 5, 10వ వార్డు సభ్యులు ఫిర్యాదు చేశారు. బూరు గుపల్లి పంచాయతీ పరిధిలో 2019 సంవత్సరంలో సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గ్రామ పంచాయతీ నుంచి పన్నుల రూపంలో వచ్చే నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. నిధుల కేటాయింపు విషయంలో వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేద న్నారు. గ్రామ సభలను ఏర్పాటు చేయ లేదన్నారు. పంచాయతీ నిధుల ఖర్చులకు సంబం ధించిన రికార్డులపై సమగ్ర విచారణ జరిపించి గ్రామ సర్పంచ్‌పైన చర్యలు తీసుకొని, దుర్విని యోగం చేసిన నిధులు తిరిగి వసూలు చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. గ్రామ అభివృద్ధి కొరకు అప్పటి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కేటాయించిన కోటి రూపాయల నిధులతో నాణ్యతా ప్రమాణాలు లేని సీసీ రోడ్డు నిర్మాణం చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో పనులు చేయకుండా దొంగ బిల్లులు పెట్టి నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. ఎస్ఎఫ్సి, 14వ ఆర్థిక సంఘం నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, గ్రామ పంచా యతీ సాధారణ నిధులు అన్నింటిని ఇతర గ్రాంట్లను ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శిలతో కలిసి దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో స్ట్రీట్ లైట్లకు అయ్యే ఖర్చు సుమారు నాలుగు లక్షలు అయితే రూ.15 లక్షలు స్ట్రీట్ లైట్ల కొరకు ఖర్చు చేసినట్టు దొంగ బిల్లులు పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో చెట్ల పెంపకం కొరకు అని చెప్పి దొంగ బిల్లులు పెట్టుకొని నిధులు దుర్వినియోగం చేసి గ్రామాభివృది కి అడ్డుపడినట్లు తెలిపారు. 2022 మార్చి నెలలో నూతనంగా ఊరడమ్మ దేవాలయం నుంచి దుబ్బాల శ్రీనివాస్ గౌడ్ ఇంటి వరకు వేసిన సీసీ రోడ్డు నాణ్యతా ప్రమాణాలు లేకుండా వేయడం వలన అట్టి సీసీ రోడ్డు ప్రస్తుతం కంకర రాళ్ళు తేలి రోడ్డు మొత్తం బీటలు వారినట్లు తెలిపారు. సీసీ రోడ్డుకు బిల్లులు పెట్టుకొని తక్కువ మొత్తంలో ఖర్చు చేసి మిగిలిన రూపాయలు గ్రామ సర్పంచ్ సంబంధిత అధికారులతో కలిసి నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. మండల స్థాయిలో పీఆర్ ఏఈ ద్వారా దొంగ రికార్డులు చేయించి కమీషన్లు పంచుకొని విధుల దుర్వినియోగం చేసి బూరుగుపల్లి గ్రామాన్ని అభివృద్ధికి దూరం చేసినట్లు ఆరోపించారు. కావున పై అంశాలన్నిటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేంగరబోయిన ఎల్లమ్మ, వడ్ల రాణి తదితరులు ఉన్నారు.

వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్త వహించాలి



నవతెలంగాణ-కోహెడ

వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను, వ్యక్తిగత పరిశుభ్రతను అలవరచుకోవాలని ఏఎన్ఎం గోవిందు మంజుల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్‌సెంటర్ వద్ద కుష్టువ్యాధి అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాత్మాగాంధీ వర్ధంతి రోజున కుష్టువ్యాధి గ్రస్తుల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా ఉండాలని ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. అలాగే కుష్టువ్యాధి పూర్తిగా నయమవుతుందని, సత్వర చికిత్స వలన అంగ వైకల్యాలను నివారించవచ్చన్నారు. వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రభుత్వం కల్పించే వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గొరిట్యాల విజయ, గ్రామస్థులు వేల్పుల నారాయణ, వేల్పుల శంకర్, మంద వెంకవ్వ, ఆశా కార్యకర్తలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, పొన్నాల పుష్ప, మొగురం పద్మ, ఆయా బందెల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేలిస్తే ఇసుక రవాణాకు అనుమతిలిప్పిస్తాం

- అధికారుల వద్ద పలువురి ఇసుక రవాణదారుల పైరవీలు

నవతెలంగాణ-బెజ్జంకి : ఇసుక రవాణ చేయడానికి అనుమతులు కావాలా? అయితే రూ.5 వేలు ఇస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి అనుమతులు జారీ చేయిస్తానంటూ మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామానికి చెందిన పలువురు ఇసుక అక్రమ రవాణదారులు పైరవీలు సాగిస్తున్నారని వినికిడి. నెలనెల చెల్లించే వాహనాల ఈఎంఐల కోసం ఇసుక అక్రమ రవాణదారులు అధికారుల అనుమతుల పేరుతో పలువురి వాహనాదారుల వద్ద అడ్డదారులతో రూ.5 వేలు దండుకుంటున్నారని గ్రామంలోని పలువురు ఇసుక రవాణదారులు ఆరోపిస్తున్నారు. దళిత సామాజిక వర్గాల వాహనాలపై కుల వివక్ష చూపుతూ పలువురు వాహనాదారులు అందికాడికి ఇసుక దోపిడికి పాల్పడుతూ అక్రమంగా దండుకుంటున్నారని. పైరవీలకు పాల్పడుతున్న ఇసుక అక్రమ రవాణదారులను అరికట్టాలని గ్రామంలోని పలువురు రవాణదారులు సంబంధిత అధికారులను కోరారు. పలువురి ఆరోపనలపై తహసిల్దార్ ఎర్రోల్ల శ్యామ్‌ను వివరణ కోరగా అధికారుల అనుమతుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని, ఇసుక రవాణ అనుమతులకు వాహనాదారులు నేరుగా దరఖాస్తులు సమర్పిస్తే పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా అనుమతులు మంజూరీ చేస్తామని తెలిపారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని కొనసాగించాలి



నవతెలంగాణ-బెజ్జంకి

నేటితో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను మూసివేస్తున్నట్టు అధికారులు ప్రకటనలు చేస్తున్నారని మరో రెండు నెలలు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు కల్లూరీ రవి మంగళవారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలో సుమారు 50 శాతం పత్తి దిగుబడి పంటచెల్లోనే ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కొనుగోలు కేంద్రాలను కొనసాగించేల సత్వర చొరవ చూపాలని కోరారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల మూసివేతతో దళారులు సిండికేట్ అయి పత్తి రైతులపై మోసాలకు పాల్పడుతారని రాష్ట్ర ప్రభుత్వానికి రవి సూచించారు. రైతు బందును పూర్తి స్థాయిలో అమలు చేసి ఆదుకోవాలని కోరారు

సర్పంచులకు ఘన సన్మానాలు



నవతెలంగాణ-బెజ్జంకి

పదవీకాలం ముగియనుండ డంతో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులను ప్రజా సంఘాల నాయకులు, పాఠశాల బోధన సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యలయంలో సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులను ఎఎన్ఎం అనిత, ఆశా కార్యకర్తలు శాలువా కప్పి సన్మానించారు. ముత్తన్నపేటలో అంబేద్కర్ యువజన సంఘం, పాఠశాల బోధన సిబ్బంది, పోతారంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పంచాయతీ పాలకవర్గం సభ్యులను శాలువా కప్పి ఘనంగ సన్మానించారు.

ఫిబ్రవరి 4న మడలేశ్వర స్వామి బోనాలు

నవతెలంగాణ-దుబ్బాక

మండల పరిధిలోని పోతారం గ్రామంలో మడలేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బోనాల వేడుకలు నిర్వహిస్తున్నామని రజక సంఘం సభ్యులు, బీఎస్ పీ మండలాధ్యక్షులు సుద్దాల రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 4న పోచమ్మ బోనాలు, 5న ఈదమ్మ, మడలయ్య బోనాలు అనంతరం అన్న సంతర్పణ జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి



నవతెలంగాణ-జగదేవపూర్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలిరాజపేట గ్రామ శివారు మూల మలుపు రోడ్డు వద్ద ముండ్ల పొదలు పిచ్చి మొక్కలను, చెట్లను ఎస్ఐ చంద్ర మోహన్ స్థానిక సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డితో కలసి తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామంలో సర్పంచ్, స్థానిక నాయకులు రోడ్డు భద్రత మసొత్సవాలల్లో భాగంగా రోడ్డు పక్కన గల ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలిగించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు సహకరించాలని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొండపాక

మండల కేంద్రమైన కొండపాకలో ఇటీవల అనారోగ్యంతో గజ్జె జోగవ్వ మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ. 10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షులు పర్శారాములు యాదవ్, మండల సీనియర్ నాయకులు వడ్లకొండ రవీందర్, వర్డ్ మెంబర్ జంజీరపు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-కోహెడ

వ్యవసాయ బావుల వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌లను పగులగొట్టి కాపర్‌వైర్‌లను దొంగిలిస్తున్న వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏడీఈ బి.మాణ క్యాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి మయూరి దాబా సమీపంలో 16 కెవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి కాపర్‌వైర్‌ను దొంగిలించినట్లు రైతు పోతు రవీందర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో వరుసగా సుమారు 15 ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరికి గురైనట్లు గుర్తుచేశారు. గ్రామస్థులు, రైతులకు ఎవరైన అనుమానస్పదంగా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయనవెంట ఏఈ బి.మనోజ్‌కుమార్, గ్రామస్థులు ఉన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్స్ సంగారెడ్డి సభ్యులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనం తరం పేదలకు పండ్లు, బిస్కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అంతర్జాతీయ జాయింట్ సెక్రటరీ పుల్లూరీ ప్రకాష్, జిల్లా వైస్ గవర్నర్ ఇరుకుల్ల ప్రదీప్ కుమార్, జిల్లా ఇంచార్జీ కొంపల్లి విద్యాసాగర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాంపాటి కృష్ణమూర్తి, రీజియన్ చైర్మన్ నామా భాస్కర్, వాసవి క్లబ్ అధ్యక్షులు బీపేట వెంకటేశం, నామా పద్మ, కటకం సుమంత్, నాయకులు నామా శ్రీనివాస్, చంద్రశేఖర్, మధు, ఉమారాణి ఉమారాణి పాల్గొన్నారు.

స్వేరోస్ సేవలకు జాతీయ పురస్కారం



నవతెలంగాణ-బెజ్జంకి

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ స్థాపించిన స్వేరోస్ ఇంటర్నేషనల్ విశిష్ట సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. బహుజన సాహిత్య అకాడమి స్వేరోస్ సేవలను గుర్తించి జాతీయ పురస్కారం ప్రకటించింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారానికి మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేశ్ కుమార్ ఎంపికైనట్టు మంగళవారం బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఒక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహిం చనున్న దక్షిణ భారత బహుజన రచయితల సమావేశంలో బొర్ర సురేశ్ కుమార్ కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ పురస్కారం ప్రధానం చేస్తున్నారని నల్లా రాధాకృష్ణ తెలిపారు. జాతీయ పురస్కారానికి ఎంపికైన సురేశ్ కుమార్‌ను మండలంలోని స్వేరోస్ నెట్ వర్క్ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-మద్దూరు

రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మద్దూరు, దూల్మిట్ట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆదేశాల మేరకు గ్రామ శాఖ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా వేల్పుల ప్రకాశం, ఉపాధ్యక్షులు చెట్కూరి శ్రీశైలం, అల్ల పరిపూర్ణం, ప్రధాన కార్యదర్శి గజ్జల మహిపాల్ రెడ్డి, కార్యదర్శులు ఆలేటి లింగం, బొడ్డు రవీందర్, కోశాధికారి గుండెగోని రామచంద్రం, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ హైమద్, 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని ఆయన తెలిపారు .బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోగానే మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కి నూకలు చెల్లాయన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, గుండెగోని మల్లేశం, కృపయ్య, యాదగిరి దాసరి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు బెంచిల వితరణ

- ఎంఈఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి
- పాఠశాలకు బెంచీలు వితరణ



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎంఈఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తిగుల్ ప్రాథమిక పాఠశాలకు సికింద్రాబాద్‌కు చెందిన లింగ హరీష్ గాంధీ తన తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా బెంచీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం దాత హరీష్ గాంధీ మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. వచ్చే ఏడాది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందిస్తామన్నారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, లయన్స్ క్లబ్ ఈస్ట్ మారేడు పల్లి సభ్యులు సుంకి, స్వరాజ్, సుధాకర్ రావు, మేకల మండి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, నందిని, సంతోషిమాత, అమృతమ్మ, స్వాతి, నవిత, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ జిల్లాకు ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరు పెట్టాలని మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఉమ్మడి రాష్ట్రమే కాకుండా దేశంలోనే మంచి పేరు ఉందని సామాజిక కార్యక్రమాల్లో ఆయన పాత్ర గొప్పదన్నారు. సమాజంలో ఉన్న రుక్మతులపై అనేక కథనాలు రాసి పాట రూపంలో ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. తమ పల్లెలో జరుగుతున్న అకృత్యాలను ఎదిరించేందుకు జననాట్యమండలితో కలిసి దళితులను మేలుకొల్పేందుకు చైతన్యపరిచేందుకు ముందుకు వెళ్లినట్లు ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినట్లు ఆయన పేర్కొన్నారు. మెదక్ జిల్లాకు సంబంధించిన కళాకారుడు అయినందున గద్దర్ పేరును మెదక్ జిల్లా కు పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గద్దర్ జీవిత చరిత్రను స్మృతి వనం జీవిత చిత్రాలను ఎగ్జిబిషన్ రూపంలో పెట్టాలని ఆయన కోరారు.

హలో బీసీ.. చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



హలో బీసీ.. చలో ఢిల్లీని విజయవంతం చేయాలని, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కావాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం జరుగుతోందని బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 5, 6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఉందన్నారు. సమావేశంలో బీసీ సంఘం టౌన్ అధ్యక్షుడు కృష్ణపురం లక్ష్మణ్ బాబు ముదిరాజ్, కిషన్, ప్రకాష్, శీను, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ



నవతెలంగాణ-మెదక్

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ బాలుర జూనియర్ కళాశాలలో మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో వార్షిక ప్రయోగ పరీక్షల సన్నాక సమావేశం నిర్వహించారు. ఇందులో 35 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి కావలసిన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులు శశిధర్, అశోక్ , ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నరేందర్, మధుసూదన్ రావు, అవినాష్ రెడ్డి నరసింహులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

గ్రామస్థాయి నుంచి భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పెద్ద శంకరంపేటలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను గ్రామాలలో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంటుపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగుర వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ప్రభారి బద్దం మహిపాల్ రెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి సంగప్ప, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విట్టల్, నియోజకవర్గం నాయకులు రజనీకాంత్, పట్నం మాణిక్యం, మండల నాయకులు శ్రావణ్ కుమార్, బుగుడాల కృష్ణ, మంగలి కృష్ణ, అనిల్, మహేష్ పాల్గొన్నారు.

గాంధీజీకి నివాళి



నవతెలంగాణ జగదేవపూర్

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలో జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థునులు అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ ,లెప్రసీ గజ్వేల్ డివిజన్ అధికారి జయమ్మ ,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస స్వామి , గ్రామ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస రావు ,హెల్త్ అసిస్టెంట్స్ జితేందర్ రెడ్డి ,ఏ ఎన్ ఎం రజనీకుమారి , ల్యాబ్ టెక్నీషన్ శశిధర్, ఆశా కార్యకర్తలు స్వరూప ,కవిత , పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ- గజ్వేల్



బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలంలో ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త కాసముల్ల పెంటయ్య కోమడిబండ గ్రామానికి చెందిన ఉబ్బని అశోక్ చనిపోవడంతో ఇరువురు కుటుంబాలను ఆయన పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంటయ్య పార్టీ కోసం ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా కోమటిబండ గ్రామం చెందిన ఉబ్బని అశోక్ పొలంలో పనులు చేస్తున్న సమయంలో ఆకస్మికంగా పొలం బురదలో కూరుకుపోయి చనిపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కోమటి బండ సర్పంచ్ తూం శేఖర్, మాజీ సర్పంచి దుర్గారెడ్డి, నాయకులు గాలంక శ్రీనివాస్, షేక్ భాస్కర్, పాల్గొన్నారు.

తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలు



నవ తెలంగాణ మిరు దొడ్డి

తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగలు రెచ్చిపోయారు. ఒకే రోజు మూడు ఇండ్లలో చోరీ చేసి పరారయ్యారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో గత రాత్రి దుండగులు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. వివిధ పనుల నిమిత్తం వేరే గ్రామాలకు వెళ్లిన కుటుంబాలను టార్గెట్ చేసుకొని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోనే నగదు, బంగారం, వెండి వస్తువులను ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన సోమ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ నవీన్, రొడ్డ నరసవ్వ ఇండ్లలోకి చొరబడ్డ దొంగలు రూ.10 వేల నగదుతో పాటు వెండి పట్టగొలుసులు, బంగారం కమ్మలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఉదయం గ్రామస్తులు దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. ఒకే రోజు గ్రామంలోని మూడు ఇండ్లలో దొంగతనం జరగడంతో గ్రామంలో భయాందోళన పరిస్థితి నెలకొంది. వెంటనే దొంగతనానికి పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చేసిన అభివృద్ధి పనులు ఎప్పుడు గుర్తుండిపోతాయి

ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి
సర్పంచులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సాపూర్



పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి కాని పదవిలో ఉన్నప్పుడు మనం చేసిన అభివృద్ధి పనులు మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. సర్పంచుల పదవీకాలం ఈ నెలఖరుతో ముగియనుండడంతో సోమవారం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన ఎంపీడీఓ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా విచ్చేసి మండలంలోని సర్పంచులను, ఎంపీటీసీలను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పదవి అనేది ఒక గొప్ప అవకాశమని, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అన్నారు. కేసీఆర్ ప్రభుత్వమే అనేక రకాలుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. సర్పంచ్ పదవే కాకుండా భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆమె ఆకాంక్షించారు. పెండింగ్ బిల్లుల విషయంలో ఎవరు బయపడొద్దని, అందరికి బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి మండల సభకు హాజరు కావడం అది సర్పంచుల వీడ్కోలు సభ కావడం కొంత బాధగా ఉందన్నారు.

ఎంతో కష్టపడి పనిచేశారు : ఎంపీపీ హరికృష్ణ

గ్రామాల అభివృద్ధికి ప్రతి సర్పంచ్ కూడ అహర్నిశలు ఎంతో కష్టపడి పనిచేశారని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. ప్రత్యేక సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో ఏ కార్యక్రమం చేపట్టాలని పిలుపు ఇచ్చినా సర్పంచులు బాధ్యతతో ఆపనిని నిర్వర్తించారన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమైనగాని అభివృద్ధి పనులు మాత్రం చేసిన ఘనత సర్పంచులదేనన్నారు. మీరు సర్పంచులు కావడం అదృష్టమని, మీ హయాంలో చిరస్థాయిలో నిలిచిపోయే పనులు జరిగాయన్నారు. సంపూర్ణ సహకారాలను అందించిన ఎంపీపీ కల్లూరి హరికృష్ణకు సర్పంచులు, ఎంపీటీసీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీఓ తిరుపతి రెడ్డి, సూపరిండెంట్ చంద్రశేఖర్,, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జీవన్, ఎంఈఓ బుచ్చనాయక్, కో ఆప్షన్ మెంబర్ లాయక్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీతరెడ్డిని సన్మానించిన మహిళా సర్పంచులు

తొలిసారి మండల పరిషత్ సమావేశానికి హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని మహిళా సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవికాలం ముగియడంతో గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో గోమారం సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, పెద్దగొట్టిముక్కుల సర్పంచ్ చంద్రకళ శ్రీశైలం, చెన్నాపూర్ సర్పంచ్ భారతి బిక్షపతి, చిన్నగొట్టిముక్కుల సర్పంచ్ బాలమణి నరేందర్, తిమ్మాపూర్ సర్పంచ్ అనూష అశోక్ గౌడ్, గూడూరు సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,రత్నాపూర్ సర్పంచ్ బొగ్గుల సాలమ్మ యాదగిరి, అల్లీపూర్ సర్పంచ్ సుగుణ శ్రీనివాస్, ఎదుల్లాపూర్ సర్పంచ్ కీర్తన హనుమంతరావు, శబాష్ పల్లి సర్పంచ్ పార్వతి సత్యం, రెడ్యాతాండ సర్పంచ్ రంగీల ఆంజనేయులు, ఎంపీటీసీలు ఉన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

జెడ్పీ చైర్మన్ హైమలత శేఖర్ గౌడ్

నవతెలంగాణ-మెదక్



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ అధ్యక్షత జరిగిన 7వ స్థాయి సంఘం సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలన్నారు. రహదారులు, భవనాలు, మిషన్ భగీరథ, విద్యుత్ శక్తి, నీటిపారుదల, పంచాయత్ రాజ్, రవాణా శాఖ, ముఖ్య ప్రణాళిక ఇతర అభివృద్ధి అంశాలతో సమీక్ష సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పనులు పూర్తి చేయాలని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నారు. అధికారులతో పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులు ఎప్పటి లోపు పూర్తి చేస్తారో చెప్పాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శైలేష్, ప్రజా ప్రతినిదులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సందీప్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ

నవ తెలంగాణ - సిద్దిపేట



పది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ప్రజాప్రతినిధులను కించపరిచే విధంగా పాలన చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గుండా రాజకీయాలను తిరిగి తీసుకొస్తున్నారని, అందుకు నిదర్శనం సందీప్ రెడ్డిపై దాడి అని జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ అన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జెడ్పి చైర్మన్ సందీప్ రెడ్డి ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను గుర్తు చేస్తూ, ఆరు గ్యారెంటీలను ఎప్పుడు అమలులోకి తెస్తారని అడిగినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసహనంతో పోలీసుల తో నెట్టి వేయించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. రక్షించాల్సిన పోలీసులు సందీప్ రెడ్డిని నెట్టేయ్యడం దారుణమని, పోలీసులపై డిజిపి చర్యలు తీసుకోవాలనీ కోరారు. కాంగ్రెస్ అంటే దాడుల సంస్కృతి అని మరో సారి నిరూపితం అయిందనీ అన్నారు. మంత్రి కొండ సురేఖ కూడా ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డిని ఉంటే ఉండండి లేకుంటే వెళ్ళండి అని అనడం వారి రాక్షస పాలనకు నిదర్శనం అన్నారు. రాజకీయాల్లోకి వారసులు రావడం అంత ప్రత్యేకము ఏమీ కాదని, కేటీఆర్ ను కేసీఆర్ మూలంగానే వచ్చాడని, సందీప్ రెడ్డిని మాధవరెడ్డి ఉండడం మూలంగానే వచ్చాడని అనడం అవివేకం అని అన్నారు. ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకుండా పోతుందని, సామాన్య ప్రజల విషయం ఏ విధంగా ఉంటుందో ఆలోచిస్తే భయంగా ఉందని, తమ పదవి కాలం ఇంకా ఆరు నెలలు ఉందని మేము కూడా భయపడుతున్నామని అన్నారు. రైతులకు సాగునీరు అందడం లేదని, రైతుబంధు రాలేదని, రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ఆదర్శంగా దేశంలో నిలిపిందని, ప్రజల కోరికమేరకు పాలన ఉందని, మీరు మాత్రం రాక్షస పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులపై దాడులు చేయడం సరికాదని, భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, నాయకులు ఎల్లారెడ్డి, సర్పంచ్ అంజనేయులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



మనకు, మన దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎదుల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు సహకారంతో ఏర్పాటు చేసిన మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలను ఎంపీపీ కల్లూరి హరికృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేస్తూ, ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు జాతిపిత గాంధీజీ, ప్రపంచంలోనే ఏ దేశంలో లేని విధంగా రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు ఎంతో సంతోషకరమన్నారు. తమ స్వంత డబ్బులతో విగ్రహాలను ఏర్పాటు చేయించిన సర్పంచ్ కల్లూరి కీర్తన హనుమంతరావు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ గోర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కేఎచ్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కల్లూరి హనుమంతరావు, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీఓ భారతి, సర్పంచులు కీర్తన హనుమంతరావు, గొల్ల చంద్రకళ శ్రీశైలం, లావణ్య మాధవరెడ్డి, కల్లూరి వెంకటేష్, ఎంపీటీసీ దశరథ, ఉపసర్పంచ్ పాండురంగం పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర భట్టాచార్య, మర్రి మహేందర్ రెడ్డి, తాటికొండ రాజశేఖర్ గౌడ్ కొత్తపేట యాదగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో సేఫ్టీ మెజర్స్ పాటించాలి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మెజర్స్ తప్పకుండా పాటించాలని సీపీ డాక్టర్ బి.అనురాధ సూచించారు. పెట్రోల్ పంపులలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీపీ ఆఫీస్‌లో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంపుల యజమానులు, కార్మికులు బాటిల్స్ లలో పెట్రోల్, డిజిల్ ఎవరికీ అమ్మ వద్దని, పంపు చుట్టూ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో లో ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంచవద్దని, త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పెట్రోల్ పంప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్, ఉపాధ్యక్షులు రాజ నరేందర్, రేఖ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ రమేష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కన్వెన్షన్ సెంటర్ సందర్శన

సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారులో ఉన్న పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను సీపీ. డాక్టర్ బి. అనురాధ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ వెల్ఫేర్ లో భాగంగా పోలీస్ కన్వెన్షన్ సెంటర్ నుండి వచ్చే ఆదాయంలో ఇప్పటివరకు 64 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి కలసి 32,30,000 లక్షల రూపాయలు వెల్ఫేర్ లోన్ ఇవ్వడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రతి పోలీస్ అధికారి యొక్క వెల్ఫేర్ కు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అనంతరం సిద్దిపేట పట్టణం పెద్ద కోడూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన ఆమె పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, ఆయుధాల రూమ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ల ఆఫీసులు, డాగ్ కెనాల్ రూమ్స్, బీడీటీమ్ రూమ్, ఎంటీ సెక్షన్ రూమ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచందర్ రావు, సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, రాజేష్, ధరణి కుమార్, ప్రసాద్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు సాయి చరణ్, రోహిత్, వెంకట్ రమణ రంజిత్, బాలకృష్ణ, సురేష్, పుష్ప, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌ను అవమానించడం సిగ్గుచేటు

జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్
మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్

నవ తెలంగాణ-నర్సాపూర్



ప్రజల చేత ఎన్నుకోబడిన జిల్లా పరిషత్ చైర్మన్‌ను స్టేజీ మీది నుండి దిగిపో, నువ్వేంది అడిగేది అని ఒక అహంకారపూరితంగా మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గోమారం చంద్రాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చంద్రాగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని, దానికి పొంగిపోకుండ ప్రజల సమస్యలను, ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడం కోసం ఉపయోగించాలే తప్ప, కక్ష సాధింపు చర్యలతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అడిగిన యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డిని అవమానించడం ఆయన మంత్రి పదవికే సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజాప్రతినిధులకు కూడ విలువనివ్వకపోవడం దారుణమన్నారు. మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ మాట్లాడుతూ ప్రోటోకాల్ విలువలకు అర్థం తెలియని ఒక మంత్రి కాంగ్రెస్ నాయకునిలా ప్రవర్తిస్తు ప్రజా సమస్యలను ప్రస్తావించిన జడ్పీ చైర్మన్‌ను అవమానించడం దారుణమన్నారు. ప్రభుత్వ పెద్దలు పద్ధతి మార్చుకోకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, మామిడి నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సేవాసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవ తెలంగాణ - కొండపాక



కుకునూర్ పల్లి మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు మంగళవారం మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ సేవా సంఘం భవనంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా న్యాలపోగుల రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా పయ్యవుల సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా న్యాలపోగుల కర్ణాకర్, కోశాధికారిగా న్యాలపోగుల హరీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

కుష్ఠివ్యాధిపై అవగాహన సదస్సు

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ మామిడి విద్యారాణి శ్రీధర్ ఆధ్వర్యంలో కుష్ఠివ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం స్థానిక వైద్యులు తొమ్మిదో వార్డులోని హెల్త్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీగిరి పల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు హాజరయ్యారు. జాతీయ కుష్ఠు నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి, ఏ ఎన్ ఎం సరస్వతి, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన



నవ తెలంగాణ మిరుదొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండలంలోని జడ్పిహెచ్ఎస్ భూంపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా శ్రీవర్ష, ఎంఈవోగా సాయి ప్రియ, హెచ్ఎంగా రేశ్వంత్, పీఈటీగా హారిక వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజేందర్ ఉపాధ్యాయులు రాచకొండ భూపాల్, దయాసాగర్ ,శ్రీనివాస్, రవిశేఖర్, భాగ్యమ్మ,పద్మావతి, ప్రకాష్ ,వినయ్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నీటి ఛార్జీలు తక్షణమే చెల్లించాలి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ ప్రజలు నీటికి సంబంధించిన చార్జీలను తక్షణమే చెల్లించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.చార్జీలకు సంబంధించిన నోటీసులు ఇప్పటికే జారీ చేశామని, చార్జీలను చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. లేనియెడల నీటి సరఫరా నిలిపివేయడంతో పాటు తెలంగాణ మునిసిపాలిటీల చట్టం 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.